నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1
యాదాద్రిభువనగిరి
గురువారం 03ఆగస్టు 2023

శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యతీసుకోవాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాథపాలెంలో శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యతీసుకోవాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు భూక్యామంజీనాయక్ అన్నారు.బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్,వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఒంటి పులి శ్రీనివాస్, నాయకులు యాదగిరి, కోటయ్య,వెంకటనారాయణ,తమ్మిశెట్టిబాబు,తమ్మిశెట్టి బాలశౌరి, మంజుల, రమేష్, ఉప్పల బాలకృష్ణ,బాణాల చెన్నయ్య, డేరంగులరాజేష్, వేముల జయప్ప,వడ్డెర సంఘం జిల్లా నాయకులు గుంజా నర్సింహారావు, నల్లబోయినభార్గవ్,అచ్చి, జ్వాల తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మూడున్నరేండ్లుగా తహసీల్దార్‌గా విధులు నిర్వహించి మండలంలో ప్రజాప్రతినిధులు, ప్రజల మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్న హుజూర్‌నగర్ తహసీల్దార్ వజ్రాల జయశ్రీని బుధవారం పలువురు ప్రజాప్రతినిధులు సన్మానించారు.ఆమెసేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీ జయమ్మ, సర్పంచులు సలీమా,రంజాన్, గుజ్జుల సుజాత, అంజిరెడ్డి, అన్నం శిరీష, గుండెపంగు సౌజన్య, గీత, ధనమూర్తి, జయమ్మ పాల్గొన్నారు.

ఈ ఎమ్మెల్యే మాకొద్దు..

- రవీంద్రకుమార్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకుల తీర్మానం
- దేవరకొండ అభ్యర్థిగా దేవేందర్ నాయక్ పేరు ప్రతిపాదన



నవతెలంగాణ-డిండి

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌పై సొంత పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేసిన తమను నిర్లక్ష్యం చేస్తూ.. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ.. ఎన్నికల్లో రవీంద్రకుమార్‌కు ఓటేసే ప్రసక్తే లేదని డిండి మండల బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా వడ్త్య దేవేందర్‌నాయక్ పేరును తీర్మానించారు. డిండి మండలం రుద్రాయిగూడెంలో బుధవారం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వ్యవహార శైలి, పని తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఒంటెద్దు పోకడలతో పార్టీకి నష్టాన్ని కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు, అవమానాలకు గురిచేస్తున్నారన్నారు. సంస్థాగతంగా బీఆర్ఎస్‌కు భారీ మద్దతు ఉన్నా ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన పార్టీని అప్రతిష్టపాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలంటే అభ్యర్థిని మార్చాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. ఈసారి అభ్యర్థిగాం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్‌నాయక్ పేరును ప్రాతిపదించారు. సమావేశంలో పాల్గొన్నవారంతా దేవేందర్‌నాయక్ బలపరుస్తూ తీర్మానించారు. లేనిపక్షంలో మండల నాయకులంతా తమ తమ అభిప్రాయాల మేరకు ఇతరదారులు వెతుక్కుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జానుయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతపల్లి పుల్లయ్య, డి.దామోదర్‌రావు వావిల్‌కోల్ సర్పంచ్, డి.రాఘవేంద్ర రావు, మాజీ ఎంపీటీసీ డి.యాదగిరిరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, గొనకొల్లు సింగిల్ విండో చైర్మెన్ వెంకటయ్య, ఖానాపూర్ సింగిల్‌విండో డైరెక్టర్ పి.చంద్రారెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నాం


కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులసమస్యలను పరిష్కరించాలని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను సర్వే చేసి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం రాకముందు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేటికీ అమలు చేయలేదని మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని రాష్ట్ర కార్మిక వర్గానికి తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయకుండా పని గంటలు పెంచుతూ వెట్టి చేయించుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటళ్లను కాంట్రాక్టు వర్కర్స్‌కు అప్పజెప్పి హాస్పటల్లో పనిచేస్తున్న పేద వర్గాల కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనం ఇచ్చి చాకిరి చేయించుకుంటూ శ్రమ దోపిడీ కి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం అమలు చేయకపోగా వారికి పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, షేక్‌రఫీ, నాగరాజు, జానమ్మ,తిరపమ్మ,బాలు, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అయ్యేనా..?



- రైతులపై పెరుగుతున్న వడ్డీ భారం
- బడ్జెట్లో నిధులు కేటాయించినా రుణమాఫీ చేయని ప్రభుత్వం
- .రూ 25 వేల లోపున్న రుణాలే మాఫీ కాలే

సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం రుణమాఫీ చేసేనా? అని పలువురు రైతులు ఎదురుచూస్తున్నారు. 2014 ఏప్రిల్ 1 నుండి 2018 డిసెంబర్11 వరకు రూ .లక్షలోపు ఉన్న అన్ని పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది.ఆశపడిన రైతులు అప్పు డబ్బులు కట్టకపోవడంతో బ్యాంకర్లు అసలుకు వడ్డీ కలిపి రైతులపై మరింత రుణ భారం మోపుతున్నారు.2018 ఎన్నికల్లోనూ డిసెంబర్ నాటికి పంట రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.ఎన్నికల నుంచి పదేపదే చెపుతున్నా రైతు రుణమాఫీ అమలుకు నోచుకోవడం లేదు. నాలుగున్నర ఏండ్లుగా రుణమాఫీ అంశాన్ని ప్రభుత్వం నాన్చుతున్నది.

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున రుణమాఫీ చేస్తుందేమోనన్న ఆశతో ఉన్నారు. 2014 ఏప్రిల్ 1 నుండి 2018 డిసెంబర్11 వరకు రూ.లక్షలోపు ఉన్న అన్ని పంట రుణాలనూ మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది.ఆశపడిన రైతులు అప్పు డబ్బులు కట్టకపోవడంతో బ్యాంకర్లు అసలుకు వడ్డీ కలిపి రైతులపై మరింత రుణ భారం మోపుతున్నారు.2018 ఎన్నికల్లోనూ డిసెంబర్ నాటికి లక్షలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.అధికారంలోకి వచ్చాక రెండుసార్లు శాసనసభలో ప్రకటన చేసిన ప్రభుత్వం తర్వాత నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని చెప్పింది.మొదటి విడతలో రూ.25 వేల లోపు ఉన్నవారికి మాపి చేస్తామని 2020లో ప్రకటించింది. ప్రభుత్వం ఆ మేరకు సరిపడా నిధులు కేటాయించక పోవడంతో పూర్తిస్థాయిలో రూ.25 వేలు రైతు రుణాలు మాఫీ కాలేదు. తర్వాత 50 వేల లోపు అన్న ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.అనంతరం 75 వేల లోపు,చివరి దశలో లక్ష రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైంది. ప్రభుత్వం సరైన సమయంలో రుణం మాఫీ చేస్తే రైతులకు సహకార బ్యాంకుల్లో అయితే 7శాతం వడ్డీ పడేది. కానీ ఇప్పుడు 14 శాతం కు పైనే వడ్డీ భారం రైతులపై పడుతుంది.వాణిజ్య బ్యాంకుల్లో అయితే అసలుకు వడ్డీకి వడ్డీ కలిపి రైతుకు మోయలేని భారం మోపుతున్నారు.

. నారాయణపురంలో వ్యవసాయ సహకార సంఘంలో రూ.25 వేల రుణమాఫీకి 743 మంది రూ.3,16,34,391లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 98 మందికి రూ. 14,45,484లు మాత్రమే మాఫీ చేశారు. ఇంకా 645 మందికి రూ.3,01,88,907లు మాఫీ చేయాల్సి ఉంది.. చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘంలో 482 మంది రైతులకు రూ.1.73 లక్షలు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 76 మందికి రూ.30 లక్షలు మాత్రమే మాఫీ చేశారు. ఇంకా 406 మందికి రూ.1.43 లక్షలు మాఫీ చేయాల్సి ఉంది.. గుజ్జ సహకార సంఘంలో 542 మంది రైతులకు రు.2,23,33,006లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 40 మంది రైతులకు రూ.7,18,640లు మాత్రమే మాఫీ చేశారు ఇంకా 645 మంది రైతులకు సంబంధించి రూ.2,16,14,366లు మాఫీ చేయాల్సి ఉంది. మునుగోడు సహకార సంఘంలో 698 మంది రైతులకు రూ.2,54,26,000లు మాఫీ కావలసి ఉండగా కేవలం 90 మంది రైతులకు రూ.25,50,000లు మాత్రమే మాఫీ చేశారు. ఇంకా 608 మంది రైతులకు రూ.2,44,50,000లు మాఫీ చేయాల్సి ఉంది.. చండూరు వ్యవసాయ సహకార సంఘంలో 370 మంది రైతులకు రూ.1,77,26,308లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 4 మంది రైతులకు రూ.1 లక్ష మాత్రమే మాఫీ చేశారు ఇంకా 366 మందికి రూ.1,76,13,000లు మాఫీ చేయాల్సి ఉంది. మర్రిగూడెం వ్యవసాయ సహకార సంఘంలో 342 మంది రైతులకు రూ.2 కోట్లు మాపి చేయాల్సి ఉండగా కేవలం 83 మంది రైతులకు రూ.20,75,000లు మాత్రమే మాఫీ చేశారు ఇంకా 259 మంది రైతులకు రూ.64,75,000లు మాకు చేయాల్సి ఉంది. శివన్నగూడెం సహకార సంఘంలో 1500 మంది రైతులకు రూ.14 కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 220 మంది రైతులకు రూ.73 లక్షల మాత్రమే మాఫీ చేశారు.ఇంకా 1280 మంది రైతులకు రూ.3.20 లక్షలు మాఫీ చేయాల్సి ఉంది.. నాంపల్లి సహకార సంఘాల్లో 700 మంది రైతులకు రూ.3కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 25 మంది రైతులకు రూ.6 లక్షల25 వేలు మాత్రమే మాఫీ చేశారు ఇంకా 675 మందికి రూ.2.20 మాఫీ చేయాల్సి ఉంది.

వడ్డీ భారం ప్రభుత్వమే భరించాలి

రైతు సంఘం రాష్ట ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం



పంట రుణాలను మాఫీ చేస్తామని నాలుగున్నర ఏండ్లు సాగదీసిన ప్రభుత్వం రైతులకు భారంగా మారిన వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి. ఎన్నికల ముందే ఏకకాలంలో రూ 1లక్ష ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలి.తిరిగి కొత్త రుణాలను ఇవ్వాలి.2018 నుండి కొత్త రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు.

అసలు కంటే వడ్డే ఎక్కువైంది

రైతు కాట్రోతు రవీందర్ రాచకొండ



నాలుగేండ్ల కిందట ఎస్బిఐ బ్యాంకులో రూ. 30 వేల అప్పు తీసుకున్న ప్రభుత్వం ప్రకటించిన రూ.25వేలు ఎక్కడ పోయినయో తెలవదు. ప్రతి ఏటా రెన్యువల్ చేస్తూనే ఉన్నా రూ.30 వేల అప్పు ఇప్పుడు రూ .95వేలు అయ్యింది. ప్రభుత్వం ఇచ్చిన 25వేలు ఏమైనావంటే బ్యాంకర్లు చెప్పడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన రూ.25వేలు బ్యాంకులకు లాభం జరిగింది తప్ప రైతులకు ఏమీ లాభం లేదు. రైతులందరికీ వడ్డీ అసలు కలిపి లక్ష రుణ మాఫీ చేయాలి.

బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లా లోని అన్ని పోలింగ్ బూత్ లలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్ నమోదు అధికారులు,ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 21వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్ ను విడుదల చేస్తామన్నారు. ప్రకటించిన ఎలక్ట్రోరల్ రోల్ లో అభ్యంతరాలు లేదా మార్పులు ఉన్నట్లయితే ఈ నెల 21వ తేదీ నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఆగస్ట్ 26,27 సెప్టెంబర్ 2,3 తేదీ లలో స్పెషల్ క్యాంపైన్ నిర్వహిస్తామని,ఆయా తేదీలలో బిఎల్ఓ లు పోలింగ్ బూత్ లలో ఉంటారని, ఓటర్ జాబితా లో నమోదు కాని అర్హులైన ఓటర్లను నమోదు చేయాలని, స్పెషల్ క్యాంపైన్ గురించి విస్తృత ప్రచారం గావించాలని తెలిపారు.బూత్ లెవెల్ ఏజెంట్ లు కూడా పాల్గొనాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయా కేంద్రాలలో బి ఎల్ వో లకు సహకరించాలని కోరారు. తుది ఎలక్ట్రోరల్ రోల్ ను అక్టోబర్ 4వ తేదీన విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. జిల్లాలో మొత్తము ఆరు నియోజకవర్గాలు ఉండగా, 1747 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇవి గాక నియోజకవర్గం ఇన్చార్జి అధికారులు 21 పోలింగ్ కేంద్రాలను కొత్తవి ప్రతిపాదించారు. పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల లో ఉండే విధంగా చూడాలన్నారు. అవి అందుబాటులో లేనప్పుడు మాత్రమే ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలన్నారు. మునుగోడు, మిర్యాలగూడ నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా మార్చినట్లు తన దృష్టికి వచ్చినందున మరొకసారి పోలింగ్ కేంద్రాలను ఎందుకు మార్చారు. అందుకు గల కారణాలను తనకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు పార్టీ కార్యాలయాలకు 200 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. ఏ మతానికి సంబంధించిన ప్రార్థన స్థలంలో ఉండకూడదు అన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లు, హాస్పిటల్ ల పరిధిలో ఏర్పాటు చేయకూడదు అన్నారు. అదేవిధంగా సాధారణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, మాజీ శాసనసభ్యుల నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉండకూడదని పలు సూచనలు చేశారు. నియోజకవర్గ కేంద్రాల వారిగా ఈవీఎంల పంపిణీ కేంద్రాలను చదివి వినిపించగా వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఆమోదయోగ్యమే అని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఈవీఎం గోదాం ను, సీసీ కెమెరా నిఘా, పోలీస్ బందబస్తు ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బక్క పిచ్చయ్య (టిఆర్ఎస్), పోతేపాక లింగస్వామి (బిజెపి), గుమ్మల మోహన్ రెడ్డి (కాంగ్రెస్) నర్సిరెడ్డి (సిపిఐఎం), వంటేపాక యాదగిరి (బీఎస్పీ), బి. మల్లికార్జున్ (టిడిపి), షేక్ మోయిన్ (ఏ ఐఎం ఐఎం), ఎండి. కుతుబుద్దిన్ (ఏ ఏ పి), ఆర్డీవోలు రవి, చెన్నయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో డివిజన్ రెడ్ క్రాస్ ఎన్నికలు

- రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ చైర్‌పర్సన్‌గా కాకుమాను మీలాశ్రీపతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన డివిజన్ ఎన్నికల ఏర్పాట్లను ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన డీఏఓ దేవకరుణ, నడిగూడెం తహసీల్దార్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో బుధవారం నిర్వహించారు.మొత్తం డివిజన్ సభ్యులుగా 130 మందిలో 100 మంది పాల్గొనగా అందులో నుండి 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముగుర్ని అఫీషియో సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ 12 మందిసభ్యులలో చైర్‌పర్సన్‌గా డాక్టర్ మీలా శ్రీపతిరెడ్డి, వైస్‌చైర్మెన్‌గా పబ్బా గీత, ట్రెజరీగా తూమాటి సురేష్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ డాక్టర్ మీలా శ్రీపతి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్వేత, డిప్యూటీ తహసీల్దార్ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ శ్రీపతిరెడ్డి, డాక్టర్ బ్రహ్మం, పైడిమర్రి వెంకటనారాయణ, జిగినిప్రసాద్, ఆర్ఐ నగేష్, కల్యాణి పాల్గొన్నారు.

మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు

నవతెలంగాణ-సూర్యాపేట



ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తూ బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి శాలువాలు, బొకేలతో ఆర్టీసీ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, బి.నర్సయ్య, ఎం. లచ్చయ్య, ఏకాంబరం, టీవీ.రావు, ఆంజనేయులు, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలతో ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్లు విక్రయాలు


- బదిలీపై వెళ్లిన తహసీల్దార్ సంతకాల ఫోర్జరీ
- కనబడితే చాలు ప్రభుత్వ భూములు కబ్జా ఇతని నైజం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయన్న విషయం తెలుసుకొని ఆ వార్డ్ కౌన్సిలర్ భర్త భూ కబ్జాలకు పాల్పడుతూ కనబడితే చాలు కబ్జానే అన్న రీతిలో వ్యవహరిస్తున్నాడు. తన భూకబ్జాలకు అవధుల్లేని అవినీతికి పాల్పడుతూ ఏకంగా నకిలీ ఇంటి పట్టాలను సృష్టించి బదిలీపై వెళ్లిన పలువురు తహసీల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసి అమాయకులకు విక్రయిస్తున్న సంఘటనలు కోకల్లలు. ఇంత అవినీతి జరుగుతున్న ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న అధికారులు మాత్రం మౌనం వీడటం లేదు.

నకిలీ పట్టాల సృష్టి, ఫోర్జరీ సంతకాలు

మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీలో గతంలో ఉన్న ప్రభుత్వాలు పేదలకు ఇండ్ల ప్లాట్లను మంజూరు చేశారు.అప్పటి పరిస్థితుల్లో చాలామంది అక్కడ నివాసం ఉండలేక కొంతమంది, అవసరాలకు తక్కువ ధరలకు ప్లాట్లను అమ్ముకున్నవారు కొంతమంది ఉన్నారు. వీరికి కేటాయించిన ప్లాట్లు కాకుండా ఇంకా పెద్ద మొత్తంలో ఖాళీ ప్లాట్లు ఇక్కడ మిగిలి ఉంన్నాయి. ఈ సంగతిని తెలుసుకున్న సదరు కౌన్సిలర్ భర్త తన భూకబ్జా బాగోతానికి కొత్త దందాకు తెరలేపాడు. ఏ ప్లాటు అయితే ఖాళీగా ఉందో ఆ ప్లాట్ ను విక్రయించేందుకు తన అనుచర వర్గ సహకారంతో పావులు కలిపాడు. 2011-2013 మధ్యకాలంలో పని చేసిన పలువురు తహసీల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసి ఇంటి పట్టాలను అధిక ధరలకు విక్రయించాడు.పేరుకు మాత్రం పేదోళ్లకు పట్టాలు ఇప్పిస్తున్నానని నమ్మిస్తూ ప్రజలను, అధికారులను పక్కదో పట్టించాడు.దాదాపు 20 నుండి 30 వరకు నకిలీ ఇంటి పట్టాలను సృష్టించి విక్రయించినట్లు తెలుస్తుంది.ఇతనికి సాగర్ ప్రధానరహదారిలో గల టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ఓ కంప్యూటర్ కేంద్రాన్ని అడ్డాగా చేసుకొని నకిలీపత్రాలను సృష్టించి ఫోర్జరీకి పాల్పడి ఇండ్ల పట్టాలను విక్రయిస్తున్నట్టుగా పలు ఆరోపణలు ఉన్నాయి.ఇతను పంపిణీ చేసిన నకిలీ పట్టాలలో ఓ వ్యక్తికి 2017 లో పెండ్లి అయితే అతని భార్య పేరు మీద 2013లోనే పట్టా తీసుకున్నట్టు సృష్టించడం అతనికే చెల్లింది.అంతేకాకుండా 2009లో పట్టా వచ్చినట్లు నకిలీ పట్టాను సృష్టించి విక్రయించగా ఆ ప్లాట్ ఎక్కడ ఉందో కొనుగోలు చేసిన వారికి అర్థం కాని పరిస్థితి.ప్లాట్ ఇప్పించినప్పుడు ఒక స్థలాన్ని చూపడగా కొనుగోలు చేసిన తర్వాత ఆ ప్లాటు తనది కాదని తెలిసి ఏమి చేయాలో తెలియని దుస్థితి వారిది అంతేకాకుండా ఇందిరమ్మ ప్లాటు పొందిన వారు వారికి వారసులు లేని ప్లాట్లను ఎంచుకొని 30 ప్లాట్లను చనిపోయిన తదనంతరం ఇతరులకు విక్రయించేందుకు నకిలీ పట్టాలను సృష్టించి మరీ విక్రయిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి.ఇతని భూదాహానికి హద్దుల్లేని అవినీతికి ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఫోర్జరీ సంతకాలు చేసినట్టయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

తహశీల్దార్-అనిల్‌కుమార్

ఇందిరమ్మ కాలనీలో ఇండస్థలాలను నకిలీ పట్టాలతో విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు.లిఖితపూర్వకంగా మాకు ఫిర్యాదు అందలేదు.అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్టయితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం.ఎంతటి వారినైనా ఉపయోగించబోం.

అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ -నకిరేకల్

జిల్లాలో అర్హులైన దళితులకు వెంటనే దళిత బంధు ఇవ్వాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు బుధవారం ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో అందాలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు చినేని జానయ్య, ప్రతినిధులు నల్లగొండ లింగయ్య, తాటికొండ రామ్మూర్తి, సింగిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి నర్సింగు సుధాకర్, మేడిపల్లి శివ, గూడపురి లలిత, రమేష్ పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో హరితభారత్ కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం హరిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ సుజిత మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం హరిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.విద్యార్థులు కూడా మొక్కలు నాటారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మెన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ స్పజన్‌రాథోడ్, వైస్‌ప్రిన్సిపాల్ ఉపేందర్, డీన్ సత్యనారాయణ, వీరయ్య పాల్గొన్నారు.



దళితులకు తీవ్ర అన్యాయం : దైద రవీందర్

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని తిప్పర్తి రోడ్డు లో ఉన్న దళితుల శ్మశాన వాటిక స్థలానికి ప్రైవేటు వ్యక్తికి పాస్ బుక్ ఎలా ఇప్పిస్తారని ప్రశ్నించారు. శ్మశాన వాటిక పరిసరాలలో 30 గుంటల భూమి అమ్ముకున్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో సహా తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కోట్లాది రూపాయల విలువ గల 14 గుంటల స్మశాన వాటిక స్థలంపై కన్నేసిన కొంతమంది ఆ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని దళితులకు కల్లబొల్లి కబుర్లు చెప్పి అక్రమించేందుకు కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమిని కాజే యాలన్న ఉద్దేశంతో ఓ ప్రవేటు వ్యక్తికి తహసిల్దార్ కార్యాలయం నుండి పాస్ బుక్ ఇప్పించి మళ్లీ కోర్టులో కేసు వేయించడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి నరసింహ రెడ్డి, కౌన్సిలర్ దైద స్వప్న, నాయకులు మహ్మద్ సర్వర్ మియా , ఎండి యూసుఫ్ , దీకొండ ధనమ్మ, చనగోని రాజశేఖర్ , నర్సింగ్ మహేష్, దైద సురేష్ , వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, రమాకాంత్, కందికంటి భాస్కర్, వంటెపాక ప్రసాద్, శేఖర్, జానీ, నల్గొండ మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.



శాసనమండలి చైర్మెన్‌ను కలిసిన కలెక్టర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమలగిరిసాగర్ ఎస్సైగా సురేష్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



తిరుమలగిరిసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వి. సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.వీరు నాగార్జునసాగర్ ఎస్సైగా విధులు నిర్వహించి తిరుమలగిరిసాగర్‌కు బదిలీ అయ్యారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై పెద్దపంగబాబు నల్లగొండ డీటీసీకి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు.ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

పంటపొలాలను పరిశీలించిన ఏఓ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలోని రైతుల పంటపొలాలను బుధవారం అగ్రికల్చర్ ఏవో ఆవుల స్పందన పరిశీలించారు.ప్రస్తుతం వాతావరణ ప్రభావంతో పత్తి పంటలో వేరు కుళ్ళు తెగుళ్ల అధికంగా ఉన్నదని, నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మందులను ఐదు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి తెగుళ్ల సోకిన మొక్కకు,దాని చుట్టూ ఉన్న ఇతర మొక్కలకు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ఇప్పటివరకు రైతుబీమా చేసుకోని అర్హులైన రైతులు ఈనెల 5వ తేదీ వరకు గడువు ఉన్నందున ఆయా గ్రామాల వీఓఏల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.



మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-డిండి

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం డిండి మండలం సింగరాజుపల్లి వాటర్‌ప్లాంట్ వద్ద జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరము అండగా నిలిచి పోరాడుతుందన్నారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గోరటి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా ఎనుక బాలకృష్ణ,కె.ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా జంతుక రమేశ్, సహాయకార్యదర్శిగా నేనావత్ లాలు, గోరటి రవీందర్, కోశాధికారిగా వింజమూరి లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రాజ్ కుమార్, రఘు, జహీర్, రవి, మహేశ్, గిరి, తిరుపతి, లక్ష్మణ్, రాజారాం, శివ ప్రసాద్ రఘు, కుమార్, హరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ సీనియర్ నాయకులు బరిగెల వెంకయ్య మృతి

చండూర్:సీపీఐ కొండాపురం గ్రామ శాఖ మాజీ కార్యదర్శి,సీనియర్ నాయకులు బరిగెల వెంకయ్య రోడ్డుప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. ఆయన భౌతిక కాయాన్ని బుధవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల నాయకులు బొడ్డు వెంకన్న, బరిగెల వెంకటేష్,చెడుబుద్ధి ఊషయ్య,కరీం, కొండాపురం గ్రామ శాఖ కార్యదర్శి సంజీవ,ప్రవీణ్,నవీన్ ఉన్నారు.

నాంపల్లి ఎస్సైగా లచ్చిరెడ్డి

నాంపల్లి: నాంపల్లి ఎస్సైగా లచ్చిరెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఈయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి బదిలీపై నాంపల్లికి వచ్చారు.నాంపల్లిలో పనిచేసిన ఎస్సై ఆర్.నాగరాజు నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు

తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కనగల్లు మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్‌లో గ్రామపంచాయతీ కార్మికుల నియోజకవర్గస్థాయి శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు కొన్ని హక్కులు సాధించుకున్నారని వాటిని నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్పులు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామపంచాయతీ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుల సైదులు, కనగల్లు, తిప్పర్తి, నల్లగొండ, గుర్రంపూడ్ మండల కన్వీనర్లు భీమ గాని గణేష్, పోలే సత్యనారాయణ, పగిడిమర్రి సర్వయ్య, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శులు ,మహిళా కన్వీనర్లు ఇరుగు ఎల్లేష్ ,జిల్లా విజయ్, కొంగల నరసింహ ,పాలడుగు చంద్రయ్య, కంచర్ల జానయ్య, కాశీమల్ల రాములు, ముర్సు మంజుల,సింగపంగా లింగమ్మ, నీల ఆంజనేయులు, భీమనపల్లి నాగమ్మ,సైదులు, శివ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన మనఊరుమనబడి ప్రణాళికాపనులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మన ఊరి మన బడి ప్రణాళికా పనులు నత్త నడకన జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి జగన్‌నాయక్ విమర్శించారు.ఆ సంఘం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న వెంకటాద్రిపాలెం యూపీఎస్ పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు.మన ఊరు- మనబడి ప్రణాళికలో భాగంగా వెంకటాద్రిపాలెం యూపీఎస్ స్కూల్ నూతన భవనాన్ని ప్రహరీ, వంటగది నిర్మాణానికి రూ.66 లక్షలు ప్రకటించినా ఇప్పటివరకు పనులు ప్రారంభానికి నోచుకోలేదన్నారు.విద్యార్థులకు పాఠశాల సమస్యలతో స్వాగతం పలికే పరిస్థితి ఏర్పండిదన్నారు.పట్టణంలో ఉన్న పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పరిస్థితి ఏ స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.కనీస మౌలిక సదుపాయాలు, బాత్రూం, బ్లాక్‌బోర్డ్స్ లేకుండా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ప్రారంభిస్తుందన్నారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కనక, వంశీ, సంపత్, క్రాంతి, కావ్య, హేమ, స్వాతి, జ్యోతి తదతరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా దశరథ

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండల నూతన తహసీల్దార్‌గా జి.దశరథ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండల తహసీల్దార్‌గా పనిచేసి చిట్యాల తహసీల్దారుగా బదిలీ పై విచ్చేశారు. రైతులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గు చేటు

- సబ్కా సాత్, సబ్కా వికాస్ అంటే ఇదేనా
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటి కొండ రవి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



విద్యారంగ సమస్యల పరిష్కారం చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం దొడ్డి కొమురయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి, ఎన్ఈపీ -2020 రద్దు చేయాలని చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సరైంది కాదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం (ఎన్ ఈ పి-2020) నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి పేద విద్యార్థులను చదువుకు దూరం చెయ్యడం ఏ రకంగా సబ్కా సాత్ సబ్కా వికాస్ అవుతుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసి కేంద్ర ప్రభుత్వ%శీ% పెత్తనాన్ని రాష్ట్రాలపై చలయించటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.ఈ ఎన్ ఈ పి -2020 లో 4 సంత్సరముల డిగ్రీ విద్య వలన డ్రాప్ ఔట్స్ పెరిగే అవకాశం ఉంది అని అలాగే పీహెచ్డీ స్కాలర్స్ ఇచ్చే ఫెలోషిప్ గురించి గానీ, రిజ్వేషన్లపై గానీ ఎన్ ఈ పి లో స్పష్టత లేకపోవడం సిగ్గు చేటు అన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే నూతన విద్యావిధానాన్ని రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్యక్రమాలు చేస్తామని , భవిష్యత్తులో పార్లమెంట్ భవనాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. కేంద్రం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగ సమస్యలను పరిష్కారించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. విద్యారంగంలో ఉన్న డొల్లతనం బయటపడుతుందనే భయంతో విద్యార్థి, మీడియా, రాజకీయ నాయకులను విద్యాసంస్థల్లో రానివ్వకూడదని ఆదేశాలు ఇవ్వడం అప్రజాస్వామికమైన చర్య అని అన్నారు. ఇది భారత రాజ్యాంగానికి వ్యతిరేకం. విద్యారంగ సమస్యలు పరిష్కార దిశగా వెళ్లాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, బిట్టు రేణుక, రమావత్ లక్ష్మణ్, కుర్ర సైదా నాయక్ బుడిగ వెంకటేష్, కోరె రమేష్, రవిందర్, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారమందించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పాలడుగు నాగార్జున డిమాండ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ సమస్యల నిలయాలుగా మారాయని వసతులు కల్పించడంలో నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎస్సి బాలుర హాస్టల్ ను సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ లో పలు సమస్యలు ఉన్నాయని, ఆహార నాణ్యత లోపంగా ఉందని వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఫ్యాన్లు తిరగడం లేదని డెంగి, మలేరియా ఇతర విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ వార్డెన్లు సక్రమంగా రోజు హాజరైనప్పటికీ వసతులు కల్పించి నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యని విడనాడాలని అన్నారు. జిల్లా అధికారులు పరిశీలించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 1నుండి 10వ తేదీ వరకు వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ లో సర్వేలు నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 283 మందికి కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులను బుధవారం స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో లబ్దిదారులకు ఎమ్మెల్యే భాస్కర్ రావు పంపిణీ చేశారు. (మిర్యాలగూడ పట్టణం మండల వ్యాప్తంగా- 177 మందికి, వేములపల్లి- 21 మందికి, మాడ్గులపల్లి- 11 మందికి, దామరచర్ల- 57 మందికి, అడవిదేవులపల్లి- 17 మందికి) మంజూరైన 2 కోట్ల 83 లక్షల 32 వేల 828 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. అంతముందు నూతన 108 వాహనాన్ని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఆ వాహనాన్ని మడుగులపల్లి మండలానికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, డి.సి.యం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య (సంపత్), మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపారావు, మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, పిఏసీఎస్ చైర్మన్ రాములు గౌడ్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిపి పోకల శ్రీ విద్య రాజు, ఎంపిపి ధనవాత్ బాలాజీ నాయక్, మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షులు బాబయ్య, మోసిన్ అలీ, దామరచర్ల ఎంపిపి నందిని, జడ్పిటిసిలు సేవ్యా నాయక్, లలితా హతిరం నాయక్, ఏండి యూసుఫ్, జొన్నలగడ్డ పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లచ్చయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

ఆవుల లచ్చయ్య మృతి చాలా బాధాకరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి చెందిన ఆవుల లచ్చయ్య గుండెపోటుతో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనాతవ్ బాలునాయక్‌కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదర్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవాని, పవన్‌కుమార్, గడ్డం పురుషోత్తంరెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు కుమార్‌నాయక్, గార్లపాటి పెద్దిరాములు, గార్లపాటి వెంకటయ్య మెండే వెంకటయ్య,నేలవలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండ్ల నాగయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు పోలగోని మహేష్, గౌడు గజ్జల మల్లారెడ్డి గజ్జల వెంకట్‌రెడ్డి,వలిశెట్టి రవి,అంగిరేకుల మహేష్, బొమ్మిడి శ్రీను, గుయ్యం మల్లేశ్, గార్లపాటి కొండల్, గార్లపాటి వెంకటయ్య, శెట్టిపల్లి యాదయ్య, శెట్టిపల్లి ఇద్దయ్య కడారి దశరథ, తుళ్ళ రాజుయాదవ్,భూతం మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ బలోపేతం కోసం ప్రభుత్వంలో విలీనం

- ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



టీఎస్ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసి, సంస్థ మనుగడను మరో వందేళ్ళు నిలిచేలా 43 వేల కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని విష్ణు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.సంక్షేమానికి కొత్త అర్థాన్నిస్తూ కీలక పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం అన్నారు.సబ్బండ వర్ణాలపై తన ప్రేమను, బాధ్యతను చాటుకున్నారన్నారు.డిపో మెనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీలు మాధవరం సునీతజనార్ధన్‌రావు,వంగల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, బాణావత్ హన్మనాయక్,పీఏసీఎస్ చైర్మెన్లు ముక్కామల్ల బాలయ్య, బాలయ్య, వెల్లుగురి వల్లపురెడ్డి, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్,మునగాల అంజిరెడ్డి, ముత్యాల సర్వయ్య, రైతుబంధు మండలఅధ్యక్షులు కేసాని లింగారెడ్డి,ఉజ్జిని విద్యాసాగర్‌రావు,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్,ఆర్టీసీ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు,



సీట్ల వాటా కోసం కొట్లాడుదాం

- పద్మశాలీలు రాజకీయ వాటా సాధించేందుకు పోరాడుదాం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నకైలాస నేత

మునుగోడు:రాజకీయ పార్టీలు పద్మశాలీలను ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నారు తప్ప పద్మశాలిలకు సీట్లు కేటాయించడం లేదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత ఆరోపించారు. బుధవారం పద్మశాలిల రాజకీయ చైతన్య యాత్ర మునుగోడు మండల కేంద్రానికి చేరుకుంది ఆ సంఘం అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు లకు పున్న కైలాస్ నేత శాల్వలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీల రాజకీయ వాటా సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పద్మశాలిల వాట తేల్చేంతవరకు పద్మశాలీలు రాజకీయాలకతీతంగా ఒకే వేదిక పైకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్ల శివశంకర్, కామార్తపు మురళి, శ్రీనివాస్, మిర్యాల మధుకర్, మిరియాల వెంకటేశం,సంగిశెట్టి పరమేశం, రావిరాల కుమారస్వామి, కర్నాటి రాజు, మిరియాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ విద్యావికాసానికి దోహదపడేది తొలిమెట్టు



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థి సంపూర్ణ విద్యావికాసానికి దోహదపడేది తొలిమెట్టు అని మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు.బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటి విడత ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులకు రెండురోజుల తొలిమెట్టు శిక్షణ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధనా ప్రక్రియలు రూపొందించి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంపై పట్టుసాధించే విధంగా తొలిమేటి కార్యక్రమాన్ని గతేడాది పాఠశాల స్థాయిలో అమలుపరిచి సత్ఫలితాలు సాధించామని తెలిపారు.ఉపాధ్యాయులకు బరువులు తగ్గించి బాధ్యత పెంచే విధంగా సబ్జెక్టుల వారిగా హ్యాండ్ బుక్కులు ఇచ్చి విద్యార్థులకు కృత్యాలు తయారు చేయుటకు వర్క్ బుక్కులు కూడా ఇస్తున్నామన్నారు. ప్రణాళికావిధంగా అమలుపర్చేందుకు ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు.మధ్యాహ్న భోజన మెనూలో భాగంగా అన్ని పాఠశాలలకు రాగిజావ, బెల్లం సరఫరా చేశామన్నారు.పాథమిక పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి సా.4.15 వరకు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు 9.30 నుండి సా 4.45 వరకు నడపాలన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా సెక్యూటూరి అధికారి వంగూరి వీరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభివృద్ధిని సాధించి విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సాంబశివరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,కోలా శ్రీనివాస్‌తిరుపతి, రీసోర్స్‌పర్సన్స్ బాలువెంకటరెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ

సూర్యాపేట

3

గురువారం 03 ఆగస్టు 2023

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుండి(గురువారం) పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం సామూహికంగా నిర్వహించనున్నట్లుపెంచికల్ జిల్లా పశువైద్యాధికారి బి. రవినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యాసిబ్బంది 4 బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో ఉన్న ఆవులకు, ఎడ్లకు, గేదెలకు, వాటి 4నెలల పైబడిన దూడలన్నిటికి టీకాలు వేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం ఈనెల 3 నుండి వచ్చే నెల రెండు వరకు కొనసాగుతుందన్నారు.

సీఐటీయూలో చేరిన లోకల్ ఆటో కార్మికులు

నవతెలంగాణ-మేళ్లచెర్వు



మండలకేంద్రంలోని 10 మంది లోకల్ ఆటో కార్మికులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు ఆధ్వర్యంలో బుధవారం చేశారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆటోకార్మికులు రాజు, ఆంజనేయులు;ఆటో కార్మికులు శ్రీను, బాష, నజీర్, జానీ, ప్రసాద్, నర్సింహారావు, సావేర్, వీరాంజనేయులు పాల్గొన్నారు.



వరద బాధితులకు ఆర్థికసాయం అందించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట


ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలు, వరదల మూలంగా అనేక జిల్లాలలో ఇండ్లు, వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన వారిని ఆదుకునేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆగస్టు 3న జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణ, మండలకేంద్రాల్లో విరాళాలను సేకరిస్తున్నామని ,ప్రజలంతా ఆర్థికసాయం అందజేయాలని పార్టీ శ్రేణులకు అందించాలని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సూర్యాపేట మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలమూలంగా వేలాదిమంది ప్రజలు సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.గురువారం ఇంటింటికి వచ్చే సీపీఐ(ఎం) కార్యకర్తలకు ఆర్థికంగా,వస్తు రూపేనా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లాపల్లి నర్సింహారావు, ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, చిన్నపంగనర్సయ్య, వీరబోయిన రవి పాల్గొన్నారు.



ఎఫ్ఎల్ఎన్ శిక్షణను పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో మండల విద్యా వనరులకేంద్రంలో బుధవారం జరుగుతున్న మౌలిక భాష గణిత సామర్థ్యాల అభివృద్ధి తొలిమెట్టు (ఎఫ్ ఎల్ఎన్) పై ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని డీఈఓ కె.అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందిస్తూ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి, బీసీ కాలనీ తిరుమలగిరి మరియు అనంతారం ప్రాథమిక పాఠశాలలను, భవితకేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. అశోక్‌రెడ్డి, జి.శ్రవణ్‌కుమార్, జి.అశోక్,ఆర్పీలు అశోక్‌రెడ్డి, సాకిబ్రహ్మం, డీఆర్పీలు కమల, స్రవంతి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



పోతుగంటి వీరాచారికి ఉత్తమ కవి పురస్కారం

నవతెలంగాణ-సూర్యాపేట

ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ నల్లగొండ వారు 21 వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ, కళాదీక్షిత్ కళావేదికలో మంగళవారం సాయంత్రం సినీ గానలహరి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత సామాజిక కార్యకర్త పోతుగంటి వీరాచారికి ప్రముఖ కవి నాలేశ్వరం శంకరం, ప్రముఖ కవి డాక్టర్ వడ్డేపల్లికృష్ణ, డాక్టర్ శంకర్‌నారాయణ, ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఆలూరు విల్సన్ చేతుల మీదుగా ఉత్తమ కవి పురస్కారం -2023ను ప్రదానం చేశారు.పురస్కారం అందుకున్న పోతుగంటి వీరాచారిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో 130 మంది కవులు,సినీ గాయకులు పాల్గొన్నారు.



ఎస్సై పరమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పరమేష్‌ను సీపీఐ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు దూళిపాక ధనుంజయనాయుడు,మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, రావులసత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. లక్ష్మీ చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, ఎస్‌కె.మదార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు బంగారుబాట తొలిమెట్టు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పూర్తిస్థాయిలో చదవడం, రాయడం రావాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో తొలిమెట్టు- మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం రెండు రోజుల -తెలుగు తుంగతుర్తి మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎం.గురువయ్య,కార్యక్రమం పరిశీలకురాలు జెట్టి కమల, తుంగతుర్తి కాంప్లెక్స్ హెచ్ఎం కొండగడుపుల యాకయ్య,వెంపటి కాంప్లెక్స్ హెచ్ఎం కూరపాటి రవీందర్, తుంగతుర్తి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెలుగు రమేశ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు సామాజికభద్రత కరువు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు సామాజికభద్రత కరువైందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 28వ రోజుకు చేరింది.సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు.చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు.వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందన్నారు.ఈ రాష్ట్రం ఏర్పడక ముందు సీఎం కేసీఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగం లేకుండా తీసేస్తానని చెప్పి అందరిని చేస్తానని హామీ ఇచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలైనా పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమన్నారు.సఫాయే అన్న సలాం అన్న అని చెప్పుకునే ఈ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల బతుకులను మార్చేందుకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు.దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జీపీ కార్మికుల జీవితాలు మారలేదన్నారు.రాష్ట్రంలో 50వేల కుటుంబాలకు నెలల తరబడి పెండింగ్ బిల్లులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గౌరవ వేతనం నెలకు రూ.19600 ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అంటే జీపీ కార్మికులకు



సిరిసంపదలు కురిచే విధంగా ఈ ప్రభుత్వం తగుల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, గోపగాని సత్యం, కొండ సైదులు,రమేశ్,రాజు,జానయ్య,గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి,నాగేంద్ర, నాగాచారి, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ,పేషెంట్ కేర్‌ల పెరిగిన వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద జరిగిన సిబ్బంది గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.నిత్యం పారిశుధ్యపనులు చేసే కార్మికుల కు రూ.12093 ఇవ్వాల్సి ఉండగా రూ.9500 ఇస్తున్నారని విమర్శించారు.వారికి పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని, సిబ్బంది వేధింపులు, ఆపాలని కోరారు.కింది స్థాయి ఉద్యోగులకు కనీసం భోజనాలు చేయడానికి రూమ్‌లేదని, మహిళలకు డ్రెస్ మార్చుకోవడానికి కూడా రూమ్ లేకపోవడం దారుణమన్నారు.డ్యూటీలో ఉన్న కార్మికులను చెకింగ్ పేరుతో అవమానకరంగా ప్రవరిస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైద్యశాలలోని కార్మికుల తక్కువ వేతనం నుండి నెలకు కాంట్రాక్టర్లు రూ.1500 కట్ చేసి తీసుకోవడం వల్ల నెలకు ఒక లక్ష రూపాయలను సిబ్బంది కోల్పోతున్నారన్నారు.మెయింటెన్స్ ఖర్చు తీసుకొనే టెండర్ వేస్తున్నారని, నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా పొందాలి తప్ప కార్మికుల అరకొర వేతనం కాజేయడం దుర్మార్గమన్నారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆస్పత్రిలో అకారణంగా తొలిగించిన ఐదుగురు సిబ్బందిని పనిలోకి తీసుకోవాలని కోరారు.నాలుగునెలల నుండి పనిలోకి రాకుండా స్థానిక సూపరింటెండెంట్ అడ్డుకోవడం అన్యాయమన్నారు.భవిష్యత్‌లో అలాంటి తప్పులు జరగవని చెప్పినా కనీసం ఛాంబర్ లోకి రాకుండా బెదిరించడం కరెక్టు కాదన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి స్వయంగా చెప్పిన పనిలోకి తీసుకోకుండా హాస్పిటల్‌కు రావొద్దని చెప్పడం చూస్తే సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రెడ్డికి నాల్గో తరగతి ఉద్యోగుల పట్ల కనీసం జాలి కూడా లేదన్నారు.ఎవరో చెప్పిన తప్పుడు సమాచారం ఆధారం చేసుకుని కార్మికుల కడుపులు కొట్టవద్దన్నారు.వెంటనే పనిలోకి తీడుకోవాలని లేకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, తెలంగాణ మెడికల్ యునైటెడ్ ఎంప్లాయీస్అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాస్, నాగభూషణం, రవి, ప్రసాద్, రజియా,నీలమ్మ, శకుంతల, శుభాషిని, నాగ రాణి, మేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యచారి మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మాణిక్యచారి మరణం బాధాకరమని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.బుధవారం ఆయన మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.మాణిక్య చారి జీవితాంతం ఎర్రజెండా నీడలోనే ఉండి తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పని చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, తుమ్మల సైదయ్య,బొల్లేపల్లి శ్రీనివాస్, పఠాన్, మహబూబ్అలీ, దోసపాటి భిక్షం,ఇళ్ల శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, అలీ, జంగయ్య పాల్గొన్నారు.



కేసీఆర్ కనుసన్నల్లోనే అసైన్డ్ భూముల అమ్మకం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం వేలం వేస్తుందని,దీని వెనుక మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ హస్తం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో భూ దందాలు,భూ మాఫియా



ఎక్కువయ్యాయన్నారు.ధరణి పేరుతో పేదల అసైన్డ్ భూములను నిషేధిత జాబితాలో నమోదు చేసి వేల ఎకరాల భూములను ప్రయివేట్ కంపెనీలకు అమ్ముతున్నారన్నారు.బుద్వేల్‌లో వేసేల్లా కంపెనీకి వందల ఎకరాల భూములు ఎక్కడివని ప్రశ్నించారు.స్పెక్ట్రా కంపెనీకి 10 వేల ఎకరాల భూమి ఎక్కడి నుండి వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మంత్రి,ఎమ్మెల్యేల ఒత్తిడికి తలొగ్గకుండా ప్రభుత్వ భూములను కాపాడినందుకే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ప్రభుత్వం బదిలీ చేసిందన్నారు.రిటైర్డ్ ఐఏఎస్‌లకు కీలక పదవులు ఇచ్చి, రహస్య జీవోలతో వేల ఎకరాల భూములను బినామీ కంపెనీలకు అప్పగించి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని,పల్లె ప్రకృతి వనం,క్రీడా మైదానాలు, వైకుంఠదామాలకు కేటాయిస్తుందన్నారు.మంత్రి కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్,కవిత ఫామ్‌హౌస్ భూములను వైకుంఠదామాలకు ఎందుకు కేటాయించడం లేదని అధికారులను ప్రశ్నించారు.కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసైన్డ్ భూముల వేలానికి వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఆధిపత్య దోపిడీ పార్టీలను ఓడించి బీఎస్పీని గెలిపించాలన్నారు.ఈ సమావేశం జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్ పార్టీ నాయకులు దాసరి శ్రీను,నకిరేకంటి వెంకన్నకిషన్,సరిత నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్ మహిళా కన్వీనర్ మరికంటి మనిషా మండల నాయకులు గంట ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

- డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-చివ్వెంల

అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు.సుమారు 60 మంది పోలీస్ సిబ్బందితో అనుమానితులను,వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వాహనాల తనిఖీలో భాగంగా 60 వాహనాలను తనిఖీ చేయగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నందువలన ఫోన్ ు వచ్చే ఓటీపీ కానీ, న్యూడు వీడియోకాల్స్ అటెండ్ చేసి అభాసుపాలు కావొద్దన్నారు.కొత్తరకం మోసాలతో వస్తున్న లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సై 60 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బహుజన వీరుడు, చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు.మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు జయంతి ఉత్సవాలు కొనసాగుతాయని, చివరి రోజున జిల్లా కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అమరుల యాదిలో పేరుతో కల్లుగీత వృత్తిలో ఉపాధి, ప్రత్యా



మ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు.మంత్రి కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెర్రిపోతుల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తండ రమేష్, అబ్బగాని కాశయ్య, కారింగుల సైదమ్మ, బోడ పరుశరాములు, బోడ సైదులు, మండల నాయకులు కేసగాని లక్ష్మణ్ బాబు, చామకూరి లింగయ్య, మామిడి వెంకన్న, సైదులు, మల్లయ్య రాంబాబు, శవడయ్య, దుర్గయ్య, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.



భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.బుధవారం సూర్యాపేట కలెక్టర్‌లోని కలెక్టర్ చాంబర్‌లో దేవాదుల ప్రాజెక్టు-6 కాలువల కొరకు రైతుల వద్ద నుండి భూసేకరణ కోర్కై రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు, ప్యాకేజ్ -6 కెనాల్స్ భూసేకరణ కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల ఐదు గ్రామాలలో తిరుమలగిరి, మాలిపురం,నందాపురం, అనంతారం,తొండ గ్రామాలలో 204 ఎకరాలు భూసేకరణ కొరకు అధికారులతో చర్చించారు. భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరబ్రహ్మాచారి,ఇరిగేషన్ ఎస్సీ సుధీర్, ఈఈ ప్రవీణ్,తహసీల్దార్ రమణారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ హేమమాలిని, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వడ్డెజానమ్మ జీవితం ఆదర్శం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని భక్తాలపురం గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే జానమ్మ(70) జీవితం అందరికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. భక్తాలపురం గ్రామంలో బుధవారం నెమ్మాది పీరయ్య అధ్యక్షతన నిర్వహించిన జానమ్మ సంతాపసభనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి మనిషికి జనన మారణాలు సహజమేనని, ఈ భూమి మీద పుట్టిన ప్రతి జీవి గిట్టక తప్పదని, జీవించిన కాలంలో చేసిన పనులకు మాత్రం మరణం లేదన్నారు.జానమ్మ ఏడేండ్ల పాటు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చినపంగినర్సయ్య మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, నెమ్మాది ఆడివయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, చింతం వెంకటేశ్వర్లు, సర్పంచ్ యర్రంశెట్టి ఓంకారం, యూటీఫ్ జిల్లా నాయకులు చింతం వీరభద్రయ్య, సోమయ్య జ్యోతిబసు, లింగరాజు, సతీష్, కుటుంబ సభ్యులు వడ్డే శైలజ, రమేష్, విజయ, భవాని పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందజేసి వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.జీవో 51 విడుదలకు ముందు పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సీఐఈయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్, గ్రామపంచాయతీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.అసన్మియా, కొప్పుల వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, నేరమ్మ, ఎల్లమ్మ, రవి, సునీల్, సత్య నారాయణ,సీహెచ్.శ్రీను,పి .నాగరాజు, కొండలు,సైదులు, పి.సైదులు, పున్నయ్య, రంగారెడ్డి,నాగమణి, వెంకటేశ్వర్లు, నవీన్, రామయ్య, కోటయ్య,నాగరాజు, రామారావు, వినోద్, వెంకన్న, వీరారెడ్డి,శ్రీనివాసరెడ్డి, అంజి, ప్రసాద్, రత్నం,రాములు, ఇందిరమ్మ,ఆంజనేయులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం

- కాంగ్రెస్ నియోజకవర్గనాయకులు పందిరినాగిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

తమ న్యాయమైన డిమాండ్ల కోసం గ్రామపంచాయతీ కార్మికులు 28 రోజులుగా . సమ్మె చేస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి ఆరోపించారు.కోదాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో దీక్ష చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు.కార్మికులతో పాటు సమ్మెలో కూర్చున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తూ, నెలకు వేతనం రూ.19 వేలివ్వాలని కోరారు.కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహకారదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మెండివైఖర్ని వీడడం లేదన్నారు.కార్మిక సోదరులు చేస్తున్న న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూసపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు,మండల కార్యదర్శి లింగయ్య, కరీం, కొండలు,బాబు, బోడ సైదులు , తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాసరావు, గోదా శ్రీనివాస్, పొట్బోల్ల శ్యామ్ గౌడ్, తుమ్మల యుగంధర్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్, బడుగు సత్యనారాయణ, వాకిటి అనంతరెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, బెలిదే శ్రీనివాస్, పంజాల రమేష్, బద్దం సంజీవరెడ్డి, పూసుకూరి లింగస్వామి, దుర్గ, బత్తిని శివ, మైసోల్ల వినోద్, చిన్నపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి చేల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరురూరల్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాక లో రైతుల పత్తి పంట పొలాన్ని సందర్శించారు.పత్తి పంటలో కలుపు నివారణ చర్యలు గురించి వివరించారు.కలుపు మొక్కలు పంట మొక్కల కంటే త్వరగా పెరుగుతాయి అన్నారు. ఎరువులు, ఇతర పోషకాలను గ్రహించి.ప్రధాన పంట కు నష్టం కలుగజేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తేజశ్రీ,రాధమ్మ,దీపిక,ధృతి శ్రీ,స్టెఫీ పాల్గొన్నారు.



గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలోని గీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం గీత పనివారల సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సొసైటీలో టీఎఫ్‌టీ లైసెన్సులు గీత వృత్తిలో ఉన్న వారందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కార్డులను అందించాలన్నారు. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు, శాశ్వత వికలాంగులైన వారికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. తాత్కాలిక గాయలైన వారికి 50వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అర్హులైన గీత వృత్తిదారులకు ఐదువేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నీళ్ల బిక్షపతి, పల్లె శేఖర్, ఉపాధ్యక్షులు బి.శ్రీను, నాయకులు టంగుటూరి రాములు, నీళ్ల రాములు, ఇట్టగోని నర్సింహా, తిరుమలేశ్ పాల్గొన్నారు.



పద్మశాలి రాజకీయ చైతన్యయాత్రకు స్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ పద్మశాలి రాజకీయ చైతన్యయాత్ర బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా చౌటుప్పల్ పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణకేంద్రంలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలిసంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, నాయకులు బొల్ల శివశంకర్, కందగట్ల బిక్షపతి, గుర్రం పాండురంగం, చిక్క వెంకటేశ్వర్లు, చిక్క నర్సింహా, బడుగు మాణిక్యం, నల్ల నర్సింహా, మాచర్ల కృష్ణ, కొడెం రాములు, దోర్నాల గజేందర్, కైరంకొండ అమర్‌నాథ్, వర్కాల శ్రావణ్ పాల్గొన్నారు.

ఆర్డీఓకు సన్మానం

నవతెలంగాణ- భువనగిరి

భువనగిరి ఆర్డీవో కు గా నూతనంగా వచ్చిన అమరేందర్ కి యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజయ్య భువనగిరి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం ఇస్తూ బుధవారం స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ డి ఓ ఉపేందర్ రెడ్డి , డిటి భగత్ , డిటి సిద్ధార్థ కుమార్ రెడ్డి , డిటి సజ్జత్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నే యాదగిరి , మండల ఉపాధ్యక్షులు చింతల మల్లేశం , జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ అమృతమ్మ , ఆకుల శ్రీనివాస్ , కొత్త పెల్లి కృష్ణ ,బిజ్జాల శ్రీనివాస్ , ఎడ్ల ఉమానారాయణరెడ్డి , మేడి శేఖర్ , రాసాల వెంకటేశం రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- బీబీనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కేటాయించిన 108 వాహనాన్ని భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో అత్యవసర సేవలు కోసం మండలానికి 108 వాహనాన్ని ప్రభుత్వం అందజేసిందన్నారు. కావున మండల ప్రజలు 108 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జెడ్ పి టి సి గోలి పింగల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, నాయకులు దస్తగిరి,ఆల్వ మోహన్ రెడ్డి, కాసుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ కార్యాలయాన్ని సందర్శించిన జి.కోటిరెడ్డి

నవతెలంగాణ -భువనగిరి

రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయంను రాష్ట్ర రెడ్ క్రాస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి కోటిరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలంలో సభ్యత్వ నమోదు చేయించి కమిటీలు వేయాలని, యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రేడ్ క్రాస్, కమిటీలను కూడా త్వరిత గతిన వెయ్యాలని సూచించారు. జిల్లా కార్యాలయం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు . జిల్లా కమిటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటిరెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు శేక్ హమీద్ పాశ, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఎస్ నరసింహారెడ్డి, మోత్కూర్ కమిటీ నాయకులు సత్యానంద్, మంగేష్,యూత్ కమిటీ నాయకులు శివ,నవీన్ పాల్గొన్నారు.

లైసెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీచైర్మన్‌గొంగిడి మహేందర్ రెడ్డి,మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఉచిత లైసెన్సుల పంపిణీ కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్టమల్లేశం, ఆర్టిఏ జిల్లా డైరెక్టర్ పి . కృష్ణ కోరారు. బుధవారం స్లాట్ బుక్ చేసుకున్న యూవతీ, యువకులకు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్.పి. శ్రావణ, జూకంటి వెంకటేష్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

19 ఏండ్ల లోపు పిల్లలకు ఆల్బెండ జోల్ వేయించాలి

• కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఒక సంవత్సరం నుండి 19 ఏండ్ల లోపు వయస్సు గల పిల్లలకు తల్లిదండ్రులు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలలో రక్తహీనత తగ్గించడానికి జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లాలో మొదటి రౌండులో ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కోరారు. 3 వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోని వారు ఉంటే మాపస్ రౌండ్ లో తిరిగి ఈనెల 10 వ తేదీన వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 901 అంగన్వాడీ కేంద్రాలు, 737 ప్రభుత్వ పాఠశాలలు, 157 ప్రైవేట్ పాఠశాలలు, 29 జూనియర్ కాలేజీలు, 28 ప్రైవేట్ కాలేజీలు, 3 టెక్నికల్ కాలేజీలు, 2 ఒకేషనల్ కాలేజీలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలియజేస్తూ, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలలో నులిపురుగుల నివారణకు సహకరించాలని కోరారు.

కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసిన మోదీరాందేవ్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలెక్టర్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ పుష్ప గుచ్చం అందజేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆయనతో పాటు తుమ్మేటి మహేష్ పాల్గొన్నారు

సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకోసం ఈనెల ఐదు నుండి 10 తేదీ వరకు నిర్వహించే సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు కాసుల నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విఆర్ కళాశాల ఆవరణంలో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ, ప్రభుత్వ విద్య పరిరక్షణకోసం సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ తేదీ నుండి పదవ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా సైకిల్ యాత్ర 400 కిలోమీటర్లు ఉంటుందని జిల్లాలోని 21 ఎస్సీ హాస్టల్స్ 21 బీసీ హాస్టల్స్ ఆరు ఎస్టి హాస్టల్స్ 12 గురుకులాలు 9 కేజీబీవీ స్కూల్స్ 152 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నావని వాటిలో ఉండే సమస్యలకై పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సౌమ్య ,కళ్యాణి ,సుష్మ, సుమలత, రాజు, విక్రమ్, వెంకటేష్, కళ్యాణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జీపీకార్మికుల వినతి

నవతెలంగాణ- బీబీనగర్



పంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బుధవారం నాడు పంచాయతీ కార్మికుల నాయకులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి మండల కేంద్రంలోని కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరించెందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె బుధవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సమస్యలను త్వరగా పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, బాలయ్య, వందన, సిల్వర్ రమేష్, రామారావు, మల్లేష్, అండాలు, గోవింద్, సుధా, హంస, బానోతు వెంకన్న, పొట్ట రవి, స్వామి, పొట్ట నరసింహ, లింగమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- రామన్నపేట

మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఉన్న గ్రామ కంఠం భూమిని ఆక్రమించిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల మల్లేష్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూరామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్రాయి దగ్గర గల గ్రామ కంఠం భూమిని ఆక్రమించిన స్థలాన్ని గ్రామపంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో స్కూలు యాజమాన్యం నకిలీ పత్రాలు సృష్టించి, అధికారులను మభ్యపెట్టి వారికున్న స్థలం కంటే ఎక్కువ దాదాపుగా 500 గజాలను దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆ స్థలం మాదే అంటూ ఆక్రమించిన స్థలం చుట్టూ అక్రమ ఫినిషింగ్ చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ భూములను గ్రామ కంటాలను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం మూలంగానే ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. రామన్నపేట నడి ఒడ్డున ఉన్న బొడ్రాయిని కూడా ఆక్రమించుకుంటుంటే గ్రామపంచాయతీ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. భూమి ఆక్రమణ నుండి విడిపించి పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకొని పక్షంలో పట్టణ ప్రజలను ఏకం చేసి తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

ఎంఎంటిఎస్ రైలును ఆలేరు వరకు పొడిగించాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాయగిరి వరకు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తుల , జిల్లాలోని ప్రయాణికుల సౌకర్యార్థం, ఎంఎంటీఎస్ రెండవ దశ పనులలో భాగంగా దాదాపు 4.30 కోట్లు తో ఈనెల 6న దేశ ప్రధాని నరేంద్ర మోది తో పర్చివల్ గా ప్రారంభించనున్నారు. ఎంఎంటీఎస్ రైలును ఆలేరు నియోజకవర్గ కేంద్రం వరకు పొడిగించాలని , రైల్వే ఉన్నతాధికారులని ఆలేరు ప్రాంతా నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు . నియోజకవర్గ కేంద్రం నుండి కొలనుపాక లోని జైన దేవాలయం, శ్రీ సోమేశ్వరాలయం, శ్రీ వీరనారాయణ స్వామిదేవాలయం, జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం జీడికల్ గ్రామంలోని రామాలయం తో పాటు, ఆలేరు పట్టణంలోని శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం ,ప్రసిద్ధిగాంచిన ఆలయాలు అతి సమీపంలో ఉన్నాయన్నయి . భక్తుల, సందర్శకుల సౌకర్యార్థం ఎం ఎం టీఎస్ పొడిగించినట్లయితే ఆలేరు ప్రాంతం అభివృద్ధి చెందడం తోపాటు, టూరిజం హబ్ గా ఏర్పడుతుంది , పర్యాటకులతో సందడి నెలకొంటుంది . గతంలో రైల్వే స్టేషన్ స్థితిగతుల పట్ల సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ సమీక్షించారు. ఎంఎంటిఎస్ తో ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందించబడతాయి . ఎంఎంటీఎస్ రైలుకు ఆలేరు రైల్వే స్టేషన్ అణువుగా ఉంటుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న ఎంఎంటీఎస్ రైలు ప్రాజెక్టుని ఆలేరు ప్రాంతం వరకు పొడిగించినట్లయితే , ప్రయాణికులకు, ప్రయాణం మరింత సులువుగా చేరువవుతుంది. ఎంఎంటిఎస్ రైలును ఆలేరు నియోజకవర్గ కేంద్రం వరకు కేటాయించినట్లయితే భువనగిరి,బీబీనగర్, ఘట్కేసర్, రైల్వే స్టేషన్ల మాదిరిగా ఆలేరు రైల్వే స్టేషన్ ను సైతం మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సి ఉంటుంది. మంచినీటి సౌకర్యం , టాయిలెట్స్, బాత్రూమ్స్, ప్రయాణికులకు వెయిటింగ్ హాల్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి. యాదాద్రి రాయగిరి వరకు మాత్రమే ఉన్న ఎంఎంటీఎస్ రైలు ప్రతిపాదన ఉండగా , రాయగిరిలో లైన్ విస్తీర్ణతకు తగిన విధంగా స్థలం లేకపోవడంతో వంగపల్లి స్టేషన్ వరకు పొడిగించేందుకు 4.30 కోట్లతో చేపట్టనున్న పనులకు రైల్వే అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఆలేరు జనగామ వరకు ఎంఎంటీఎస్ ను పొడిగించాలని కోరుతూ జిల్లాలోని బిజెపి పార్టీ నాయకులు రైల్వే ఉన్నతాధికారులకు రైల్వే శాఖకు కోరినట్లు చెబుతున్నారు.

త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి ఎంఎంటిఎస్ సేవలు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రైల్వేశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధి లోకి ఎంఎంటీఎస్ రైలు ద్వారా ప్రయాణికులకు, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి చెంతగా వచ్చే భక్తులకు ప్రయాణం సులువు అవుతుంది. ఈనెల6న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించ బడుతోంది . ఆలేరు,జనగామ వరకు ఎంఎంటిఎస్ పొడిగించాలని రాష్ట్ర,జిల్లా నాయకత్వం రైల్వే శాఖ అధికారులను కోరారు.

ఆర్థిక ఇబ్బందులకు తాళలేక లారీ డ్రైవర్ ఆత్మహత్య

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక లారీ డ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలోని నాగం వారి గూడెం గ్రామంలో చోటు చేసుకుందని ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు. మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలో గల నాగవారిగూడెం గ్రామానికి చెందిన మేకల వెంకటయ్య(40) ఇసుక లారీలను నడిపిస్తూ భార్య పిల్లలతో హైదరాబాదులోని హయత్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇసుక లారీలు సరిగా నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురైన వెంకటయ్య బుధవారం తెల్లవారుజామున హైదరాబాదు నుంచి వచ్చి గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమి వద్ద గల పశువుల కొట్టంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.భార్య నవ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

•5న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

•రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

జూలూరు గ్రామంలో పీఏసీఎస్‌లో జరిగిన అవినీతిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని , వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం పిలాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల5న జూలూరు పీఏసీఎస్ కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. సింగల్ విండోలో అవినీతి జరిగిందని 2022లో అధికారులు చాలా వివరంగా ఆడిట్ రిపోర్టులో పొందుపరచడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడిన డబ్బును వెంటనే రికవరీ చేయాలని అధికారులు తగిన విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అందెలా జ్యోతి కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు గూడూరు బుచ్చిరెడ్డి మంచాల మధు పాల్గొన్నారు.



శ్రీ హిందూ కళాశాలలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ -రామన్నపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆవరణలో హరితహారం లో భాగంగా పూల, పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయనకు క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా భావించి తెలివిగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ పానకంటి భాస్కర్ రావు, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ కాలయ్య, లైన్ కృష్ణారెడ్డి, బొడ్డు శంకరయ్య, ఉప కోశాధికారి గోవర్ధన చారి, వెంకటేశం, అనంతరెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, పరమేష్, సురేందర్, లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ పానకంటి భాస్కర రావు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ వినయ కృష్ణారెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ- ఆలేరు టౌన్

నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ లోకల్ బాడీ, కలెక్టర్ వీరారెడ్డిని బుధవారం ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఆలేరు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ , మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ , మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్ , బీఆర్ఎస్‌పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ ఉన్నారు.



నల్లగొండ నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ

•బస్సుకు స్వాగతం పలికిన బీఆర్ఎస్ఎస్ నాయకులు

నవతెలంగాణ -మోత్కూరు

నల్లగొండ నుంచి మోత్కూర్ కు నడిచే నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సును అధికారులు తిరిగి పునరుద్ధరించారు. గతంలో నడిచిన బస్సును తిరిగి పునరుద్ధరించడంతో మంగళవారం రాత్రి నల్గొండ నుంచి వచ్చిన నైట్ హాల్ట్ బస్సు మోత్కూర్ ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంది. నల్లగొండ నుంచి రాత్రి 7 గంటలకు బయల్దేరి 7.30కి నార్కట్ పల్లి, అక్కడి నుంచి మోత్కూరుకు రాత్రి 9 గంటలకు చేరుకోగా, తిరిగి ఉదయం 7 గంటలకు మోత్కూరు నుంచి నల్లగొండ వెళుతుంది. నైట్ హాల్ట్ బస్సు కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ స్వాగతం పలికి డ్రైవర్, కండక్టర్లకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి సతీష్, లాధినేని సోమేశ్వర్, అమనిగంటి సాయికుమార్, నర్సింహ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్:యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ (సొసైటీ) సమావేశం జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెంలో బుధవారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సొసైటీ గౌరవాధ్యక్షునిగా నీల కిరణ్ కుమార్- టీవీ5, అధ్యక్షులుగా గొట్టం ఉపేందర్ రెడ్డి-ఆంధ్రప్రభ, ఉపాధ్యక్షునిగా గడ్డ మీది చంద్రయ్య, నమస్తే తెలంగాణ, గడసగుల నాగరాజు- ఏపి24 న్యూస్, కేతావత్ తిరుపతి-మన తెలంగాణ, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల రాజు-ఆంధ్రజ్యోతి, సహాయ కార్యదర్శిలుగా గుండె బాబు-దిశా, మెరుగు అనిల్-సాక్షి, కోశాధికారిగా అరె కుమార్-మహా టీవీ, ప్రచార కార్యదర్శిలుగా పాశం నవీన్, పాక జహంగీర్ యాదవ్- నవ తెలంగాణ, మహమ్మద్ ఇషాక్-స్టార్9, కార్యవర్గ సభ్యులుగా కూరేళ్ల మల్లేశం-రాజ్ న్యూస్, బోల్లెపల్లి కిషన్-6టీవీ, లక్ష్మి నారాయణ-మాతెలంగాణ టీవీ, కోల్లోజు శివకుమార్ -సాక్షి, గంటన్నర గారి మహేష్-దిశ, గోపే మహేష్-నమస్తే తెలంగాణ, కనుక బాలక్రిష్ణ-ప్రజాపక్షం, ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి-ఇండియా నౌ టీవీ ఎన్నికయ్యారు.

7న తిరుపతిలో ఓబీసీ జాతీయ మహాసభ

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 7న తిరుపతిలో నిర్వహించనున్న ఓబీసీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 7వ తేదీన తిరుపతిలో జరిగే ఓబీసీ జాతీయ మహాసభకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహిస్తారన్నారు.మహాసభలో దేశంలోని 29 రాష్ట్రాల బీసీ ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు,జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్నగౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్‌నాయుడు, నియోజకవర్గ అధ్యక్షులు మట్ట రమేష్ యాదవ్,బైరు విజయ్ కృష్ణ, కోడి లింగయ్య యాదవ్, పల్స సైదులు గౌడ్, మంతాపురం వెంకటేశ్వర్లు ,పసల సైదులు, తండు కృష్ణ, గంగాధర జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల ఒకటి నుండి ఏడో తేదీ వరకు వారం రోజులపాటు జరిగే తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు బుధవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ అశోక్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భారత జాతీయ పతాక రూపశిల్పి పెంగిలి వెంకయ్య 147 వ జయంతి కార్యక్రమాన్ని గోవిందపురం 8వ వార్డు లో రమాబాయి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ సౌజన్య, పోతుల జ్ఞానయ్యలు మాట్లాడుతూ పింగళి వెంకయ్య మన జాతీయ జెండాను రూపొందించి దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.మంచి పనులు చేసిన వారు భౌతికంగా లేకపోయినప్పటికీ ప్రజల్లో నిలిచి పోతారన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రమాబాయి కమిటీ అధ్యక్షులు బొప్పనిరాజు,బండి భాస్కర్, పాలడుగురాజు,జెడ్పీప్రసాద్, రెంటాలకోటి, గొర్రె శ్రీధర్‌బాబు,దగ్గుపాటి దీవెన,లింగాల అనిల్, డి.వేణు, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

9న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆగస్టు 9న కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు కోరారు. బుధవారం పట్టణంలోని ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా సీఐటీయూ ముందుండి పోరాడుతుందన్నారు.పోరాటంతోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు వేణు, ఐఎఫ్టీ నాయకులు నర్సింహారావు, ఉదయగిరి, షేక్ లత్తు, రాజు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించండి

నవతెలంగాణ-అనంతగిరి

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలు వేయించుకోవాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు.బుధవారం త్రిపురవరం పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని గ్రామాలలో నులి పురుగులు,నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరముల వయసు కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా నులిపురుగుల నట్టల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామన్నారు. నేడు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని వారికి తిరిగి 10వ తేదీన మాత్రలు వేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ మహేష్ ,మంజుల, రాధా,మహేశ్వరి,గీత,పద్మావతి, రమాదేవి,జ్యోతి,శైలజ, రమా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల రవాణాకు రామకృష్ణారెడ్డి సాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలోని జెడ్పీ పాఠశాలకు చుట్టుప్రక్కల తండాలైన మొరసకుంట, నూర్జహాన్ పేట, యల్లప్పకుంట, జల్మాల్‌కుంట, గూడెపుకుంటల నుండి విచ్చేస్తున్న విద్యార్థులకు సర్పంచ్ బండి ధనమ్మ భర్త, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి 2022-23, 23-24 అయిన రవాణా ఖర్చు రూ.50 వేలను బుధవారం ఆటోడ్రైవర్లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు రామకృష్ణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, శేఖర్, ప్రభాకర్, లింగయ్య, రాంబాబు, ఆరోగ్యమ్మ, సతీష్, శ్రీనివాస్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకనుగుణంగా సేవలందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఫంక్షన్‌హాల్ హాల్ చార్జీలు ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక జనగాం క్రాస్‌రోడ్, పిల్లల మర్రిరోడ్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,26 వ వార్డు కౌన్సిలర్ స్రవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.అన్ని సౌకర్యాలతో కూడిన ఫంక్షన్‌హాల్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి బాలసైదులుగౌడ్ పాల్గొన్నారు.



దేవాదాయ శాఖలోకి బాల ఉగ్రనర్సింహస్వామి దేవాలయం ?

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామంలో దూలగుట్టపై స్వయంభుగా వెలిసిన బాల ఉగ్రనర్సింహస్వామి దేవాలయం దేవాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకుని పరిపాలన సాగించడం కొరకు సహాయక కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జిల్లా ఉత్తర్వులను బుధవారం వెలు వరిచారు. ఏ విధమైన ఆక్షేపణలుగానీ, అభ్యంతరాలు గానీ ఉన్నచో కార్యాల యానికి 15 రోజులలో తెలియజేయాలన్నారు.లేనిపక్షంలో దేవాల యాన్ని రిజిస్ట్రేషన్ చేయుటకు చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులో పేర్కొన్నారు.

గ్రీవెన్స్ రిజిస్టర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గ్రీవెన్స్ నమోదు రిజిస్టర్లు ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. బుధవారం మధ్యాహ్నం జిల్లా గ్రామీణా బివృద్ధి సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెన్షన్లపై అందిన దరఖాస్తులపై అధికారులు తీసుకుంటున్న చర్యలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదుల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు.ఫిర్యాదుదారుల నుండి వచ్చిన దరఖాస్తులను మండలాల వారీగా ఎంపీడీవోలకు పంపించినదని డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. ఎంపీడీవోలకు పంపిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చూడాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఇక నుండి ప్రతి సోమవారం శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష

నవతెలంగాణ-సూర్యాపేట

పసి ప్రాయంలో అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మాస్త్రీ శిశు సంక్షేమ శాఖ సౌజన్యం లో నిర్వహించిన పట్టణ స్థాయి అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 1నుండి 7వ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతిపద్మ మాట్లాడుతూ ఇందులో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మెప్మా జిల్లా అధికారి రమేశ్‌నాయక్, ఏఓ ఆదిలక్ష్మి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు స్వరూపరాణి,సీపీఓలు కిరణ్మయి, రూప, ఐసీడీఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ అన్నారు.మండలకేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయ్‌కుమార్‌రెడ్డి, ఏపీఎం నర్సయ్య, ఏపీఓ కృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజరు ప్రమీల, సీసీలు మండల సమాఖ్య ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు ఆధ్వర్యంలో వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యలకపల్లి సత్యం, పబ్బు సాయిలు, బీజేపీ నాయకులు పబ్బు కన్నయ్య,గోగుల నరేష్, మచ్చ గోపి, జంపాల రాంబాబు, గోగుల వెంకటేష్, జంపాల సాగర్ సుమారు 50 మంది బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం, భీమకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

వ్యవసాయ శాఖ 6వ విడత రైతుబీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకోనివారు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి దివ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు.దరఖాస్తుకు చివరి తేదీ 05 ఆగస్ట్ 2023 .పట్టాదారు పాసు పుస్తకం లేదా ధరణిలో డిజిటల్ సంతకమై 18 జూన్ 2023 వ తేదీ వరకు వచ్చిన రైతులు మాత్రమే ఈ రైతుబీమాకు అర్హులన్నారు.ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

మాజీ కౌన్సిలర్‌కు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ కౌన్సిలర్ గాజుల రాంబాయమ్మ ఇటీవలే మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం స్థానిక ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె పుట్టినరోజు కావడంతో కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బోలెద్దు దశరథ, మహేశ్వరి ,మడ్డి శ్రీనివాస్,మేకల వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

కోదాడరూరల్ : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం జిల్లా కన్వీనర్ నర్సింహారావు డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల 28వ రోజు సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ చార్జీల పేర దోపిడీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఖమ్మంక్రాస్‌రోడ్డులో ఉన్న లక్ష్మీ గణేష్ ఇంజనీరింగ్ వర్క్స్ వినియోగదారుడు నాగేశ్వరరావుపై విద్యుత్ అధికారి దౌర్జన్యం చేసిన సంఘటన బుధవారం కలకలం రేపుతోంది. వివరాలలోకెళ్తే...సదరు వినియోగదారుని డెవలప్‌మెంట్ చార్జీల పేర అధిక మొత్తంలో బిల్లును వేశారు.వాడుకున్న కరెంట్ బిల్లు కంటే అధిక బిల్లు వేసి అట్టి బిల్లులను చెల్లించాలని విద్యుత్ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుని వర్క్‌షాప్ వద్దకు వెళ్లి బిల్లు కట్టాలని,లేనిపక్షంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారునితో వాగ్వాదానికి దిగారు.అంతేగాకుండా లైన్‌మెన్ శ్రీనివాస్‌రెడ్డి ఫీజులు తీసుకెళ్లాడని వినియోగదారుడు ఆవేదన వ్యక్తంచేశాడు.ఇంజనీరింగ్ వర్క్ పెట్టుకొని జీవనం సాగించే తమకు విద్యుత్ లేకుండా ఫీజులు లాక్కెళ్లిన లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని కోరారు.ఈ విషయమై టౌన్ ఏఈ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ బిల్లు చెల్లించకుంటే కరెంటు నిలుపుదల చేస్తామన్నారు.బిల్లు చెల్లించమని సదరు బాధితునికి అనేకసార్లు తెలియజేశామని తెలిపారు.మా డ్యూటీ మేము చేశామే తప్ప అతనిని ఎటువంటి ఇబ్బంది పెట్టలేదన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 'ఎస్ఆర్ఎం' విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ఈనెల 7న జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు అని కళాశాల ప్రిన్సిపాల్ కేశినేని శ్రీదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈనెల ఒకటో తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో జరిగిన సెలక్షన్లలో ఐదుగురు విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికయ్యారు. అండర్ 16 విభాగంలో షార్ట్ పుట్ లో , బి సిద్ధార్థ ప్రథమ స్థానం లో నిలవగా కే తేజ వర్ధన్ ద్వితీయ స్థానంలో నిలిచారు.100 మీటర్ల పరుగు పందెం అండర్ 16 విభాగంలో కే తేజ వర్ధన్ ద్వితీయ స్థానం,షార్ట్ పుట్ అండర్ 16 విభాగంలో కే శ్లోకా ప్రథమ స్థానం అండర్ 18, 400 మీటర్స్ పరుగు పందెంలో యన్ విష్ణు ప్రథమ స్థానంలో నిలిచారు అని.ఈనెల 7న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగింది. కాగా విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఏవో రామిరెడ్డి డీన్ వినయ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.





కలెక్టర్‌ను కలిసిన విశ్వకర్మ ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ -నల్లగొండకలెక్టరేట్

నల్గొండ జిల్లా కలెక్టర్గా వచ్చిన విఆర్ కర్ణన్ ను బుధవారం విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అడ్లూరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో నల్గొండలో కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛలతో పాటు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను పరిష్కరించాలని కోరడంతో సాహనుకూలంగా స్పందించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో విశ్వకర్మ ఫౌండేషన్ ప్రతినిధులు బొడ్డుపల్లి గోదనా చారి, కటకం శ్రీనివాస్, రాగి పాణి రవీంద్ర చారి, మాధవరావు, కే శ్రీనివాస్ చారి, సంకోజు రాఘవేంద్ర, దేవి ప్రసాద్, విశ్వకర్మ తేజస్సుని నిర్వాహకులు పెందోట సోము, విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి తదితరులున్నారు.

సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనంతారం, తాజ్ పూర్ గ్రామంలో గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన బుధవారం రోజున క్లబ్ అధ్యక్షులు పకీర్ కొండల్ రెడ్డి(65 సైకిల్స్), క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్ (55 సైకిల్స్) సౌజన్యముతో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతారం లో అనంతారం, తాజపూర్ విద్యార్థులకు ప్రయాణ సౌకర్యార్థం సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్వీ రాంప్రసాద్ ఎన్నిక గవర్నర్, అసిస్టెంట్ గవర్నర్ కొక్కలకొండ నిమ్మయ్య,3150 రోటరీ జిల్లా కేబినెట్ సభ్యులు డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఎండి అనీఫ్ మెహమాన్ కార్యదర్శి, గుమ్ముల మల్లేశం కోశాధికారి, మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్ డా.పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి సభ్యులు ఎస్పీ ఉపేందర్ రావు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , మంజుల, తాజపూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష తల్లిదండ్రులు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

గీత పనివారలకు సేఫ్టీ మోకులు ఇవ్వాలి

నవతెలంగాణ -రామన్నపేట

గౌడ గీత పనివారాలకు సేఫ్టీ మోకు, ముస్తాదులు, టీవీఎస్ టూవీలర్ లు ఇవ్వాలని, గౌడ యువకులకు ఉపాధి కోసం ఎలాంటి పూచీకత్తు లేకుండా 5లక్షల వరకు లోన్ ఇవ్వాలని గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో గీత పనివారల సంఘం నాయకులు బాలగోని మల్లయ్య, లగ్గోని యాదయ్య, కూనూరు సుధాకర్, సుర్వి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : గీత కార్మికులకు నెలకు రూ.5 వేల వృత్తి పెన్షన్ ఇవ్వాలని గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం పిలుపుమేరకు బుధవారం జిల్లా గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, ఉపాధ్యక్షుడు మొదెళ్ల కృష్ణ, కమిటీ సభ్యులు అన్నెపు వెంకన్న, ఎడ్ల రామచంద్రం, బైరు భిక్షం, బైరు లింగయ్య, పులకరం మల్లేష్, మొదెళ్ల యాకు, అన్నెపు శ్రీరాములు, మల్లె బోయిన అంజయ్య, గంగాదేవి మహేష్, మల్లె బోయిన బుచ్చయ్య, మొరిగాల సోమయ్య, అన్నెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు, మోటకొండూర్ మండల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఈ నెల 8 వరకు మండల స్థాయిలో మండలంలోని ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం ఆలేరు ,మోటకొండూర్ మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆలేరు పట్టణంలో బుధవారం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఆంగ్ల విషయములందు శిక్షణ ఇస్తున్నారు. మొదటి రోజు తెలుగు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అధికారులు ఎస్ ఓ శ్రీనివాస్ , జోసఫ్ హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు . .ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రవీందర్ నాయక్, రఘురాం రెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, మల్లయ్య, తెలుగు ఆర్పీలు శ్రీనివాస్, శ్రీధర్, దశమంత రెడ్డి, శంకర్ లు , సి. ఆర్.పి లు తిరుపతి, శ్రీనివాస్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ- ఆలేరు రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 28వ రోజుకు చేరుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలనీ జేఏసీ మండల అధ్యక్షుడు గ్యాదపాక రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి కార్మికుల సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కారోబార్ బిల్ కలెక్టర్లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని వారన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు 51 జీవో సవరించి జీవోఆర్వై ప్రకారం కేటగిరీల వారీగా 15600 మరియు 19500 రూపాయలు వేతనాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, కొమురయ్య, జూకంటి రామచంద్రయ్య, యాకూబ్ ,కందుల ఉప్పలమ్మ, సుగుణమ్మ ,మల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



మోత్కూర్ : తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మోత్కూర్ లో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సూరారం నాగయ్య, పి.బంగారం, మల్లేష్, ధనుంజయ్, స్వామి, ఎల్లమ్మ, ఎల్లయ్య, యాదగిరి, కృష్ణ, శైలజ, సుదర్శన్, శివరాజు, బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -నకిరేకల్

అఖిలభారత జాతీయ ఓబీసీ 8వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరూరి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 7న తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం గ్రౌండ్ లో జాతీయ మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ఓబీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా కన్వీనర్ నూనె కోటి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండగోని వెంకన్న, యువజన అధ్యక్షులు గోగి కార్ పరమేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాం భానేష్ ముదిరాజ్, చేనేత సంఘం ఇన్చార్జి చిలుకూరి లక్ష్మీనరసయ్య, నాయకులు పగిళ్ల వెంకన్న, మేడిపల్లి సైదులు, అబ్దుల్ మజీద్, దీకొండ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

7న తిరుపతిలో ఓబీసీ జాతీయ మహాసభ

నవతెలంగాణ -భువనగిరి

ఈనెల 7వ తేదీన తిరుపతిలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా బీసీలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి ఓబిసి జాతీయ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి విజ్ఞప్తి చేశారు. బుధవారం భువనగిరిలో ఓబీసీ జాతీయ మహాసభ గోడపత్రికలను, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఏడవ తారీఖున తిరుపతిలో జరిగే జాతీయ మహాసభకు 29 రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,బొజ్జ సంబేశ్, వంగరి లక్ష్మీనారాయణ, బిసి సంఘం పట్టణ నాయకులు గాజుల క్రాంతి కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి, కూర శివకుమార్, వినోద్, మల్లేష్, బిక్షపతి పాల్గొన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

నవతెలంగాణ - భువనగిరి

పిల్లలలో రక్తహీనత తగ్గించడానికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ను యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి రౌండ్ లో ఈ నెల 3న 19 ఏండ్లలోపు 1.72.285 మంది పిల్లలకు , ఈ నెల 10వ మిగిలిన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయడానికి జిల్లా లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి కే. మల్లికార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ , ప్రయివేటు పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు జూనియర్ కాలేజీ లలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాల వయస్సు విద్యార్థులకు ,ఇతర పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలలో నులిపురుగుల నివారణకు అందరు సహకరించాలని విజయవంతం చేయాలని కోరారు.

రాములుకు నివాళులర్పించిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కటకం రాములుకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి దశదినకర్మలో పాల్గొని, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు రవి ,సుధాకర్, పిఎసిఎస్ ఆలేర్ బ్యాంక్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, ఇందూరి యాదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ సంపుటిత సుదర్శన హోమం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

చండీయాగంలో భాగంగా మూడవ రోజు రాష్ట్ర ప్రభుత్వ విప్పు , శాసన సభ్యురాలు గొంగిడి సునీత డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిల నివాసం వద్ద బుధవారం విష్ణుమూర్తి నక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ సంపుటిత సుదర్శన హెూమం భక్తిశ్రద్ధలతో , అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహాలక్ష్మీ సంపుటిత చండీయాగం 2 వేల తామరపూలతో పెరుగు, తేనె, నెయ్యి, తెల్లావాలతో చేయడం జరిగినది, సాయంత్రం కైలాస యంత్రార్చన, సహస్రలింగార్చన, దీపార్చన, విశేషముగా కాళీ, ఛిన్నమస్త,తార, రాజశ్యామలా,త్రిపుర సుందరి, కమల,భువనేశ్వరి, ధూమావతి,భైరవి, బగళాముఖి అను పది అమ్మవార్లకు విశేష పూజాకార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.శివకేశవులకు భేదము లేదు అనునట్లు ఏక కాలంలో, లింగార్చన, నారాయణార్చన గొంగిడి వారినిలయంలో వేద పండితులు పాండురంగ శాస్త్రి, కంచిపీఠ సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో సుదర్శన హెూమం నిర్వహించారు.కార్యక్రమ అనంతరం 36 రకములైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.

మానవుని మనుగడకు మొక్కలే ఆధారం

నవతెలంగాణ-చివ్వెంల

మానవుని మనుగడకు మొక్కలే ఆధారమని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.బుధవారం మండలంలోని బానోత్యతండాలో హరితహారంపై తెలంగాణ సాంస్కృతిక బృందం ప్రజలకు అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం చేపడుతుందన్నారు. బడులలో, గుడులలో, చేను చెలకలలో ఎక్కడ ఖాళీ జాగాలుంటే అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రీష్మ, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు గంటభిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి,చిప్పల పల్లి సుధాకర్,పల్స నిర్మల, నెమ్మాది స్రవంతి, సిర్పంగి రాధ,ప్రియదర్శిని, ఇందిర పాల్గొన్నారు.

పద్మశాలీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

వచ్చే శాసనసభ ఎన్నికల్లో పద్మశాలిలకు జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి అన్నారు. బుధవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన పద్మశాలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా రాజకీయ పార్టీలు పద్మశాలిలకు ఇవ్వాల్సిన టిక్కెట్లు ఇవ్వకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మత్స్య ప్రభాకర్ మాట్లాడారు.18 నియోజకవర్గాలలో రాజకీయ చైతన్య యాత్రలు కొనసాగుతున్నాయన్నారు. అనంతరం సెప్టెంబర్ 3న సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారుఅఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో చేనేత వృత్తి కొనసాగిస్తున్న వారు సుమారు 30 వేల మంది పద్మశాలిల జనాభా ఉందన్నారు. పద్మశాలీలకు చట్టసభలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం,మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతుల,గుంటక రూప, నాయకులు అంబటి శ్రీనివాస్,కమర్తపు మురళి,మాచర్ల రామచంద్రరావు,వాసాల రమేష్,సామల విజయలక్ష్మి,మెతుకు సత్యం,మేకం మల్లేశం,వన్నాల సాగర్,గజం పుష్పలత,పుట్టపాక గ్రామ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,గజం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీపీఆర్ఓ

నవతెలంగాణ- భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ని బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి పోల్కంపల్లి వేంకటేశ్వరరావు కలిశారు. కలెక్టర్‌కు పూల మొక్కను అందజేశారు..

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -బీబీనగర్

వలిగొండ మండలానికి చెందిన సుమారు 60 మంది వివిధ పార్టీల నాయకులు యువకులు వలిగొండ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చెరినారు.సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు. అనంతరం రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్ కుమార్, గోదా శ్రీనివాస్ గౌడ్, వలిగొండ నాయకులు పసుభ శ్రీనివాసరావు, కందాల రామకృష్ణారెడ్డి, బడుగు సత్యనారాయణ, పబ్బు శ్రీనివాస్ గౌడ్, ఫోటోల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పంజాల వెంకటేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, బెలిజె శ్రీనివాస్, బద్దం సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

• మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల వర్షాలకు మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు రహదారులు దెబ్బతిన్నాయని,రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కోరారు.బుధవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హైదరాబాదులో కలిశారు. నియోజకవర్గంలోని రహదారులు, అభివృద్ధికి నిధులు కేటాయించి తోడ్పాటు ఇవ్వాలని కోరారు.ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గర్భిణులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజీమాభేగం అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని చిల్లాపురం సెక్టార్ తుంగపాడ్ అంగన్వాడీ కేంద్రంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. 3 నెలలు ఉన్న గర్భిణీ స్త్రీ, బాలింతల ఇంటింటికి వెళ్లి వివరించారు.పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.డెలివరీ అయిన తర్వాత శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని కోరారు. అందువల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి అందుతుందని చెప్పారు .శిశువు పుట్టిన 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని,6 నెలల తర్వాత తల్లి పాలతో పాటు అదనపు ఆహారం అందించాలన్నారు.ఏఎన్ఎం రెహనా, అంగన్వాడీ టీచర్లు ప్రమీల, నాగమ్మ, ఆశాలు పేరమ్మ, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

200 మందికి ఉచిత అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయనవానికుంట తండా గ్రామపంచాయతీ రమావత్ నవ్య (22) అనారోగ్యం తో చనిపోవడంతో కడవరి చూపు చూసేటందుకు వచ్చిన బంధువులకు యంగ్ డైనమిక్ లీడర్ పేదల పెన్నిధి ఆపద్బంధువురాలు ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి దాదాపు 200 మందికి తన పౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తండా బూత్ అధ్యక్షుడు రమావత్ సుమన్‌నాయక్, కార్యదర్శి రమావత్ శ్రీను,యూత్ లీడర్ వినోద్‌నాయక్, శ్రీకాంత్,సైదా,రవీందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలం బట్టుగూడెం పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామం ఫంక్షన్‌హాల్‌లో కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి చేసిన చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ్‌ప్రసాద్, మురళీధర్‌రెడ్డి,ఫైజల్‌అలీ, మధు, వెంకన్న, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ చైర్మెన్‌పై అవిశ్వాసం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ పీఏసీఎస్ చైర్మెన్‌పై గురువారం అవిశ్వాస తీర్మానం ఉందని పీఏసీఎస్ సీఈఓ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ జులై 10న జిల్లా సహకార సంఘం కార్యాలయంలో ఏడుగురు డైరెక్టర్లు తీర్మానపత్రాన్ని అందజేశారని తెలిపారు.పరిశీలించిన అధికారులు నేడు అవిశ్వాస తీర్మానం నిర్వహిస్తున్నట్టు నోటీసులు జారీ చేశారన్నారు.తీర్మానానికి హాజరు కావాలని చైర్మెన్‌తోపాటు 12 మంది డైరెక్టర్లకునోటీసులుఅందజేశామని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రానికి చెందిన గాలెంక దేవకమ్మ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన 36 వేల ఐదు వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి బుధవారం దేవకమ్మ కుమారుడికి అందజేశారు.

వానాకాలం పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-నాంపల్లి

వానాకాల పంటల పరిశీలనలో భాగంగా బుధవారం నాంపల్లి మండలంలోని తుంగపాటి గౌరారం, తుంగపహడ్ గ్రామాలలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు సాగు చేసిన పత్తి, ఇతర పంట చేలను సర్వే నెంబర్ వారీగా పరిశీలించారు.ఎక్కువ దిగుబడి రావడానికి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయ, సాయికుమార్, రైతులు రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఎస్సైగా సంపత్‌గౌడ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నూతన ఎస్ఐగా సంపత్‌గౌడ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో నల్లగొండ పట్టణంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై నాగార్జునసాగర్‌కు వచ్చారు.గతంలో ఉన్న ఎస్సై సురేష్ తిరుమలగిరిసాగర్ మండలానికి బదిలీ అయ్యారు.

దళిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళితకుటుంభానికి చెందిన చెడపంగు నర్సింహకు బుధవారం ఓజో ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థికసాయన్ని ఆ ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుక్కల వెంకన్న అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహా గతకొన్ని రోజలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పిల్లుట్ల రఘు తెలుసుకోని ఇటీవల నర్సింహను పరామర్శించారన్నారు.ఆర్థికసాయంతో పాటు 50 కిలో బియ్యం కూడా అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో కుమ్మరికుంట్లగోపి, యాసరపు సుధాకర్, పిల్లుట్ల సాయిబాబా, వీరానర్సింహ, రవినాయక్, రాజునాయక్, బొమ్మకంటిసైదులు



ముదిరాజ్,చారి, జిలాని,వినయ్, సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా ఎస్సైగా శోభన్‌బాబు

నవతెలంగాణ-హాలియా



హాలియా మున్సిపాలిటీ ఎస్సైగా శోభన్‌బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిడమనూరు నుండి హాలియాకు ఆయన బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు పరుస్తామని, సామాన్యులు ఎవరైనా నేరుగా పోలీస్‌స్టేషన్ కు వచ్చి న్యాయం కోరవచ్చన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లోనైనా ఉద్యోగుల సమస్యలపై చర్చించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుత వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు గురువారం నుండి ప్రారంభం కానుండగా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనైన ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి పరిష్కారం చూపాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు 2023 జూలై నెల నుండి కొత్త పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు కావాల్సివుందన్నారు. ఇప్పటి వరకు పిఆర్సి కమిటీ నియమించకపోవడంతో ఉద్యోగులు కొత్త పిఆర్సి ప్రకారం వేతనాలు పొందే విషయంలో అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. మరో వైపు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో చర్చించి పరిష్కార మార్గం చూపాలని కోరారు.ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన పాత పిఆర్సి బకాయిలు, మెడికల్ బిల్లులు, రవాణా భత్యం, ఇతర పెండింగ్ బిల్లుల విషయంలో అన్ని పక్షాల సభ్యులు సభలో చర్చించి పరిష్కార మార్గం చూపాలని కోరారు. సమావేశంలో శ్రీను, సైదా,కిషన్,మోతీలాల్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గర్భిణులకు సంపూర్ణ భోజనం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మిలో భాగంగా కొండమల్లేపల్లి రెండవ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో హాస్పిటల్‌కు వచ్చిన 15 మంది గర్భిణులకు ఒక్కపూట సంపూర్ణ భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా గర్భిణులకు గుడ్డు, పాలు, ఆకుకూరలు, పప్పు కూరగాయలతో వంటి భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరళ, డాక్టర్ ఉషారాణి, సూపర్వైజర్ తిప్పర్తిరాధా, హెల్త్ సూపర్వైజర్ రాణి ,అంగన్వాడీ టీచర్స్ జ్యోతి,మాణిక్యమ్మ, శోభ,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికార్యకర్తా కుటుంబానికి అండగా నిలుస్తాం

నవతెలంగాణ-దేవరకొండ

ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు ,ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు..దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన యువకులు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూయువకులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు.గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు .సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,యాదవ చారి,శ్రీను పాల్గొన్నారు.

ప్రతి పల్లెలోనూ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ప్రతిపల్లెతో పాటు మండల కేంద్రాలలో నిర్వహించాలని, అలాగే భారతరత్న అవార్డు ఇచ్చేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలని కోరుతూ బుదవారం తిరుమలగిరి చౌరస్తాలో విశ్వకర్మ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గోడ పత్రిక ను ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ మారోజు సోమాచారి, మండల విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఆచారి,స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు, మదనాచారి,మండల అధ్యక్షులు మారోజు ఈశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు పూసోజు సోమాచారి,పూసోజు రమేశ్‌చారి, మహేందర్, మాడూరి ఉపేందర్, సోమాచారి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుంగతుర్తి ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్ అన్నారు.బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 14 వ వార్డులో పరిశుభ్రతలో భాగంగా యువకులతో కలిసి రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని డోజర్ ద్వారా తొలగించారు.ఈ కార్యక్రమంలో సైదులు, కృష్ణ, మల్లికార్జున్, మల్లేష్, సాయికుమార్, గోపి, శివ, మహేష్, నితిన్, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైకాసన ఆగమ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా రంగభట్టాచార్యులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌లో జరిగిన జిల్లా రాష్ట్ర వైకాసన పరిషత్ కమిటీ సమావేశంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రంగ భట్టాచార్యులు వైకాసన ఆగమ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా తూమాటి శ్రీనివాసాచార్యులు, గౌరవ అధ్యక్షులుగా అర్వపల్లి రాంబాబు, ఉపాధ్యక్షులుగా హరి, సిరికొండ అనంతకృష్ణ, దేవులపల్లి మణికుమార్, కోశాధికారిగా మురళీకృష్ణ, గౌరవ సలహాదారులుగా తుళ్లూరి పద్మనాభాచార్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రంగభట్టాచార్యులను పట్టణంలోని పలువురు అభినందించారు.



కనీస సామర్థ్యాలతోనే అభ్యసన సామర్థ్యాలు సాధన

నవతెలంగాణ-కోదాడరూరల్

కనీస సామర్థ్యాలతోనే అభ్యసన సామర్థ్యాలు సాధన అని ఎంఇఓ సలీం షరీఫ్ అన్నారు.బుధవారం పట్టణంలోని సీసీరెడ్డి పాఠశాలలో కోదాడ, అనంతగిరి మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తొలి మెట్టు మొదటి తెలుగు సబ్జెక్ట్ శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు తల్లాడ శ్రీనివాసరావు,ఉస్కుల రామారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత,రాజు,రిసోర్స్‌పర్సన్స్ ఎండి.హమీద్, రమేశ్, ఎస్.శ్రీనివాస్‌రావు,కె.శ్రీనివాసరావు, మదన్‌మోహన్,జయంత్,సీఆర్పీలు వెంకటరమణ, సుజాత, హైమవతి, సీతారాం, శ్రీనివాసరావు ఎమ్.ఎస్ కోఆర్డినేటర్ లు శ్రీనివాస్,అనురాధ పాల్గొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవ సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవం సమావేశం ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.సెర్ప్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం సభ్యులు,ఐసీడీఎస్ అధికారులు హాజరయ్యారు.సమావేశంలో తల్లిపాల ప్రాముఖ్యత,తల్లిపాలలో ఉండే పోషకాలు, చిన్నపిల్లలకు తల్లిపాలు ఏ విధంగా మేలు చేస్తాయో తదితర విషయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీఓ లావణ్య, సీడీపీఓ విజయలక్ష్మి, సీహెచ్ పద్మ, ఏపీఎం సౌజన్య,సీసీ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

సాధినేని శ్రీనివాసరావు నుంచి డబ్బులు ఇప్పించి న్యాయం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఆరో వార్డు కౌన్సిలర్ భర్త సాదినేని శ్రీనివాసరావు నుండి తనకు పది లక్షలు రావాల్సి ఉందని వాటిని ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు మన్నెం కృష్ణారెడ్డి వేడుకున్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ సర్వేనెంబర్ 2లో తన అన్నదమ్ముల పేరిట ఉన్న ఐదు గుంటల భూమిని గుంట 3 లక్షలు చొప్పున 15 లక్షలకు 2022 జనవరిలో సాదినేని శ్రీనివాసరావుకు విక్రయించినట్లు తెలిపారు. ముందుగా రెండు లక్షలు ఇచ్చారని, నెలరోజుల ఎవరిలో మూడు లక్షలు ఇచ్చారని మొత్తంగా తనకు ఐదు లక్షలు ముట్టినట్లు తెలిపారు. మిగిలిన 10 లక్షల కోసం సంవత్సన్నర కాలంగా అడుగుతున్న ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. తన భార్య ఆరోగ్యం బాగాలేదని వైద్యం కోసం డబ్బులు అవసరం ఉందని వేడుకున్న ప్లాటు అమ్ముడుపోలేదని నేను ఇవ్వనని, ఏం చేసుకుంటూ చేసుకోమని, నీకు దిక్కున చోట చెప్పుకోమని బెదిరింపులకు దిగుతున్నాడని విమర్శించారు. నాకు రావాల్సిన డబ్బులు నాకు ఇప్పించాలని,లేకపోతే నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలని వృద్ధ బాధితుడు వేడుకుంటున్నాడు.

అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సామాజిక చైతన్య యాత్రలో భాగంగా అమరులను యాది చేసుకుంటూ (అమరుల యాదిలో) బుధవారం నుండి ఆగస్టు 18 వరకు 18 రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న తెలిపారు. దేశంలో సామాజిక చైతన్యం తీసుకువచ్చిన మహనీయులతో పాటు గీతా కార్మికుల కోసం, వృత్తి రక్షణ కోసం పోరాటాలు చేసిన వారిని గుర్తు చేసుకుంటూ పట్టణంలోని పిచ్చమ్మ అనాథాశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. గౌడ కులస్తులకు బహుజన, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ పథకాలను సర్వాయి పాపన్న ఆ రోజుల్లోనే అమలు చేశాడని, ఎన్నో ఆశలతో ఎదురుచూసి తెలంగాణ తెచ్చుకుంటే రాష్ట్రంలో బడులు, బలహీన వర్గాలకు జీవన ఉపాధి అద్యాన్యంగా తయారయ్యిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చావగొని సీతారాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగుల అచ్చాలు,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి. మురళీధర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య, కాటం యాదగిరి, సత్తయ్య, నరసింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.



కండ్ల కలక వచ్చినవారు తగు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో కండ్ల కలక వ్యాధి వ్యాపిస్తున్నందున, ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం సీజన్లో కండ్ల కలక వస్తుందని, వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. కండ్ల కలక వచ్చిన వారు డాక్టర్ ల సూచనలు పాటించి మందులు తీసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కను చూపు పోయే ప్రమాదం వుందని ఆయన తెలిపారు. కండ్ల కలక

అన్ని వయస్సుల వారికి వస్తుందని, జిల్లాలో అన్ని ఆసుపత్రుల్లో రెండు నుంచి మూడు శాతం కేసులు ఓపిలో నమోదు అవుతున్నట్లు ఆయన వెల్లడించారు.కండ్లంకలక వస్తే కళ్ళు ఎర్రగా మారటం, కండ్ల నుండి నీరు కారడం, మంట దురద, కనురెప్పలు ఉబ్బిపోవడం, అతుక్కునిపోవడ, కళ్ళలో చీము కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆయన తెలిపారు. కండ్ల కలక ఏడు నుంచి పది రోజులు వుంటుందని, కండ్లను ఖర్చీఫ్ తో కాని, గుడ్డ తో కాని, కప్పి ఉంచాలని, కండ్ల కలక వచ్చిన వ్యక్తి వాడుతున్న సబ్బులను, వస్తువులను, బెడ్ షీట్లను, దుప్పట్లను, బాత్ టబ్ లను కుటుంబ సభ్యులు వాడవద్దని తెలిపారు.

కండ్ల కలక విద్యార్థులకు కూడా వ్యాపిస్తుందని, ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళ్ల లో,పాఠశాల ల్లో అటువంటి విద్యార్థులు ఉంటే వారిని మిగతా విద్యార్థుల నుండి ప్రత్యేకంగా కూర్చోబెట్టాలని ఆయన తెలిపారు. రాష్ట్రీయ బాలల స్వస్తీయ కార్యక్రమం ద్వారా 13 మొబైల్ వెహికల్స్ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టల్లో పరీక్షి స్తున్నట్లు తెలిపారు. మొబైల్ వెహికల్ లో ఇద్దరు డాక్టర్లు, ఏఎన్ఎం, ఫార్మ సిస్ట్ ఉంటారని, వీరు పాఠశాలలు, హాస్టల్ లలో పరిశీలించి మందులు ఇస్తారని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి ఇతరత్రా ఎటువంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 08682 295210 కు ఫోన్ చేసి తెలుపాలని పేర్కొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం వెల్మినేడులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, ఆశా వర్కర్లు పద్మ, జయసుధ, స్వప్న, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

చండూర్ : గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రాములో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపే (వీలయినంత త్వరగా) తల్లిపాలు బిడ్డకు పట్టించాలి అంటూ సూపర్వైజర్ పద్మ గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు భవిష్యత్తులో షుగర్, బిడి, స్థూలకాయం, థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి దరిచేరకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో , ఏఎన్ఎం అరూమేరి, వార్డు మెంబర్స్, తల్లులు, అంగన్వాడి టీచర్లు, ఆషాలు పాల్గొన్నారు

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో తల్లిపాల వారోత్సవాలు వివిధ అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సంతోష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాలు పిల్లలకు ఎంత శ్రేయస్కరమో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎస్. కమల, ఆయా లలిత, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఫోర్లు దండాలు పెట్టి జీపీ కార్మికుల నిరసన

నవతెలంగాణ- మునుగోడు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత 28 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తిన విధంగా వ్యవహరించడంతో బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ మండల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోర్లు దండాలు తో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికుడికి కనీస వేతనం నెలకు 19,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల యాదగిరి , కార్యదర్శి కంభంపాటి లక్ష్మయ్య , కొప్పులు లింగయ్య , దండు నరసింహ, జీడిమెట్ల యాదయ్య , సాయిలు , శివశంకర్ , బొజ్జ బిక్షమయ్య , పెరుమాండ్ల రాజీవ్ , సత్యనారాయణ , సుజాత , అరుణమ్మ , పెద్దమ్మ , అండాలు , నాగమణి , సంధ్య , రాణి , శాంతి , కోక కమలమ్మ , పద్మ తదితరులు ఉన్నారు . **చండూరు :** జీపీ ఉద్యోగ, కార్మికులకు కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సమ్మె 28వ రోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, కృష్ణయ్య, వెంకటాచారి,



మునుగోడు

కొండల్,నారపాక యాదయ్య,లక్ష్మయ్య, రాకేష్, మల్లేష్, ముత్తయ్య, అబ్బయ్య,లింగయ్య, రాములు, కే అంజమ్మ టి. పార్వతమ్మ, పుష్పలత, పుషమ్మ, సునీత, లక్ష్మమ్మ కవిత, అంజమ్మ, లింగమ్మ, పార్వతమ్మ,పి యాదయ్య,వెంకటాచారి,తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు దయానంద్, మండల సీనియర్న ఆయకులు జటంగి సైదులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ దామరచర్ల మండల నాయకులు సైదులు, తెలంగాణ గిరిజనసంఘం నాయకులు కుర్ర శివనాయక్, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ సర్వయ్య, సక్రు,మధు, వెంకమ్మ,అంజమ్మ, సుశీల, కొమ్ము బంగారి, సైదులు,కాన్వర్‌లాల్, రంగా,సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి:నాంపల్లి మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.సమ్మెలో భాగంగా ఉరేసుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ` పీఎస్ ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లిచంద్రమౌళి, నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, హరికృష్ణ, యాదగిరి, స్వామి, శంకర్, లక్ష్మయ్య, జైపాల్‌రెడ్డి, గణేష్, శ్రీశైలం, అరుణ, పార్వతమ్మ, ఈరమ్మ, సైదమ్మ, సబిత పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జటంగి సైదులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ దామరచర్ల మండల నాయకులుసైదులు, తెలంగాణగిరిజన సంఘం కుర్ర శివనాయక్, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, సక్రు,మధు,వెంకమ్మ,అంజమ్మ,సుశీల, కొమ్ము బంగరీ, సైదులు,కాన్వర్ లాల్, రంగా,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ :మర్రిగూడ మండలంలోని బస్టాండ్ సెంటర్‌లో సమ్మెనిర్వహించారు.టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి సమ్మెకు సంఘీభావం తెలిపారు.మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్ రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.అదేవిధంగా మాజీ సర్పంచ్ మెండు నర్సింహారెడ్డి రూ.5 వేలు, రాముడి యాదగిరిరెడ్డి రూ.2 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి, శ్రీనునాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిర్పంగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యాదగిరిరెడ్డి, సెక్రెటరీ సిద్ధపురం జంగయ్య, జమీల్, మైనార్టీ అధ్యక్షుడు నజీర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల బిక్షాటన

నవ తెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, బకాయి వేతనాలు, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ హక్కుల సాధనకై జిల్లా కేంద్రంలోని పానగల్ లో గల ఎస్ఈ కార్యాలయం ముందు మిషన్ భగీరథ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారానికి 10వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో భాగంగా గడియారం సెంటర్, ఎస్‌పిటి మార్కెట్, లేబర్ ఆఫీస్ ముందు బిక్షాటన చేశారు. కార్మికులను ఉద్దేశించి మిషన్ భగీరథ జేఏసీ కమిటీ చైర్మన్, కో చైర్మన్లు జంజరాల శ్రీనివాస్ , తిరుగుడు కృష్ణ , బత్తుల వెంకటేశం మాట్లాడుతూ జీవో నం 60 ప్రకారం బకాయి వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల వచ్చే ఆరవ తేదీ నుండి విధులు బహిష్కరించి జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. మిషన్ భగీరథ కార్మికుల భిక్షాటనలో పాల్గొన్న నాయకులు కుడుతాల సైదులు, ఎండి. జానీ, నిమ్మనగోటి సీనయ్య, వెంకటమ్మ , వాణి, రాజేశ్వరి,రమేష్ ,పరమేష్ , మహబూబ్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని 12న చలో హైదరాబాద్

నవతెలంగాణ -దేవరకొండ

సిపిఎస్ రద్దు చేయాలని ఈ నెల 12న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిరం దాసు రామదాసుకోరారు. బుధవారం మండలం ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణకు కు హాజరైన ఉపాధ్యాయుల మెంబర్షిప్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు ఎండి. రతీఫ్‌ఉద్దీన్, బి.సైదయ్య, మండల ఉపాధ్యాయులు జి.శశీకుమార్, కె.సతీష్, పి. నరసింహ ,జి.కిరణ్, పి.సైదులు, ఆర్.రాజేష్, ఎం.శ్రీకాంత్, ఏ.సతీష్, ఎం.కవిత, కె.జ్యోతి, ఎం.సరిత, జహీరాబేగం, ఆర్.నాగరాణి, పి.సంధ్య, సిహెచ్.శిరీష, తదితరులు పాల్గొన్నారు

చిట్యాల రైస్ మిల్లర్స్ లారీ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

ది చిట్యాల రైస్ మిల్లర్స్ లారీఅసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం చిట్యాల పట్టణంలో ప్రారంభించారు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు అసోసియేషన్ అధ్యక్షులు వేలుపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పందిరి రమేష్ కోశాధికారి వేలుపల్లి రమేష్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు రైస్ మిల్లర్లు వనపర్తి వెంకటేశ్వర్లు, పోలా పెద్దయ్య కౌన్సిలర్లు రెమడాల లింగస్వామి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ స్థానిక నాయకులు పోకల దేవదాసు, శీలా రాజయ్య, చేపూరి సత్తిరెడ్డి, జగిని వెంకన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేషన్ కార్డుల కోసం తహసిల్దార్‌కు వినతి

నవతెలంగాణ -నకిరేకల్

అర్హులైన పేదలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రసాద్ నాయక్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుంట్ల సాయన్న, దళిత మూర్చ ఉపాఅధ్యక్షులు జిల్లా డకయ్య, నాయకులు తాటికొండ రామ్మూర్తి, చేనగని రాములు, బుడిగే సైదులు, సీత ఆంజనేయులు, నల్గొండ వెంకన్న , చెనగని సైదులు, దుదిమెట్ల లింగయ్య, మెడిపల్లి శివ పాల్గొన్నారు.

నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల్లో మినహాయింపు

-ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ చోల్లేటి గోపాల్ రెడ్డి

నవ తెలంగాణ - నార్కట్ పల్లి

గురుకుల ఉపాధ్యాయ పరీక్షలకు హాజరవుతున్న పీజీ విద్యార్థులు నేటి నుంచి ప్రారంభమయ్యే రెగ్యులర్ పరీక్షల్లో తర్వాత రాసుకునే అవకాశం కల్పిస్తామని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ చెల్లె టి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంజీ యూనివర్సిటీ పరిధిలో గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు యూనివర్సిటీలో ప్రధాన ఆచార్యులకు పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు కోరగా ఉపాధ్యాయ పోటీ పరీక్షలు రాసి విద్యార్థులకు తిరిగి ఎలాంటి దరఖాస్తు చేసుకోకుండానే పరీక్షలు నిర్వహిస్తామని పోటీ పరీక్షలు రాసి విద్యార్థులు ఆయా కళాశాల ప్రిన్సిపల్ ద్వారా హాల్ టికెట్ యూనివర్సిటీకి సమర్పిస్తే తిరిగి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని త్వరలోనే పరీక్ష తేదీలను ప్రకటిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఆదిమల్ల లోకేష్ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. మంగళవారం సాయంత్రం పోతినేనిపల్లి గ్రామానికి చెందిన అతని తోటి మిత్రులు నార్కట్ పల్లి లోఅతని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం కొంత ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఆదిమల్ల సందీప్, ఆదిమల్ల జలంధర్, భీంపాక శంకర్,ఆదిమల్ల శివరాం,ఆదిమల్ల శ్రీకాంత్, ఆదిమల్ల రాజు,ఆదిమల్ల వంశీ, ఆదిమల్ల గణేష్, భీంపాక సైదులు పాల్గొన్నారు.

మోత్కూరు తహసీల్దార్‌గా రాంప్రసాద్

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు నూతన తహసీల్దార్ డి.రాంప్రసాద్ నియమితులయ్యారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తహసీల్దార్ గా పనిచేస్తున్న ఆయన మోత్కూరుకు బదిలీ అయ్యారు. మోత్కూరు తహసీల్దార్ గా పని చేసిన షేక్ అహ్మద్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది సూర్యాపేట జిల్లాకు వెళ్లారు. నూతన తహసీల్దార్ రాంప్రసాద్ఒకట్రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.